## మునుగోడులో గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు



16లో...

కరీంనగర్ వార్త

బుధవారం 24, ఆగష్టు 2022 16 పేజీలు

# ప్రజాసంగ్రామ యాత్రను ఆపే ప్రసక్తే లేదు

- అవినీతి బండారం బయటపడుతుందనే కుట్రలు
- యువత పాదయాత్రకు తరలిరావాలి
- ఎక్కడ ఆగిందో అక్కడి నుంచే పాదయాత్ర
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్



2 లో..

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** ప్రజాసంగ్రామ యాత్ర ఎట్టి పరిస్థితుల్లో ఆపే ప్రసక్తే లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ స్పష్టం చేశారు. కరీంనగర్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కుమార్తె ఎమ్మెల్సీ కవితపై లిక్కర్ స్కాం వ్యవహారంలో వస్తున్న ఆరోపణలు వెలుగులోకి రావడంతో దృష్టి మరల్చడానికే సీఎం కెసిఆర్ కుట్రపూరితంగా ప్రజాసంగ్రామ యాత్రను అడ్డుకుని అరెస్ట్ చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా పోలీసుల అనుమతితో ప్రజాసంగ్రామ యాత్రలో ప్రజల వద్దకు వెళ్తున్నానని తెలిపారు. గత 21 రోజులుగా ప్రశాంతంగా పాదయాత్ర కొనసాగిస్తుంటే లేని అరెస్టులు ఇప్పుడెందుకు చేశారో స్పష్టం చేయాలన్నారు.

# మానవ సంబంధాలు మాయమవుతున్న వేళ



2 లో..

- పచ్చని కాపురాల్లో చిచ్చుపెడుతున్న మొబైల్ ఫోన్
- ఏడడుగల బంధానికి ఏడు సార్లు మర్డర్ స్కెచ్

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** మారుతున్న కాలంతో పాటు టెక్నాలజీ కూడా అంతే వేగంగా పెరుగుతోంది. ప్రస్తుతం సెల్‌ఫోన్ ఇళ్లు లేదంటే ఆశ్చర్యపోనక్కర్లేదు. సెల్‌ఫోన్ వాడకాన్ని జ్ఞానానికి వినియోగించకుండా అడ్డదారిలో ఉపయోగిస్తుండడంతోనే మానవ సంబంధాలు మంటగలిపే సంఘటనలు జరుగుతున్నాయి. సైబర్ మోసాలకే కాకుండా పచ్చని కాపురాల్లోనూ చిచ్చులు పెడుతున్నాయి. యువతను పెడదారి పట్టించడానికి సెల్‌ఫోన్ ఉంటే చాలన్నట్లుగా తయారయ్యింది టెక్నాలజీ.. ప్రేమ, పెళ్లి, అక్రమ సంబంధాలు, వివాహేతర సంబంధాలకు కేరాఫ్ అడ్రస్‌గా మొబైల్‌ఫోన్ మారింది. ప్రతి ఇంటిలో మొబైల్ ఫోన్ అస్త్రంగా కాపురాల్లో పెడుతున్న మంటలు.. మానవీయ సంబంధాలను పెరికి వేస్తున్నాయి. పెద్దపల్లి జిల్లా గోధావరిఖని పట్టణంలోని గంగానగర్‌కు చెందిన రాజేందర్‌ను బార్య రవళి ప్రియుడి మోజులో పడి కడతేర్చిన సంఘటన మానవీయ బంధాలకే మాయని మచ్చగా అద్దం పడుతోంది.

## 29న పెద్దపల్లిలో సిఎం కెసిఆర్ భారీ బహిరంగ సభ

- ఆగస్టు 29న సమీకృత కలెక్టరేట్ నిర్మాణ భవనాన్ని ప్రారంభించనున్న సిఎం
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఆగస్టు 29న పెద్దపల్లి జిల్లాలో లక్ష మంది ప్రజలతో నిర్వహించే భారీ బహిరంగ సభలో సిఎం కెసిఆర్ పాల్గొంటారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌తో కలిసి ఆగస్టు 29న సిఎం సభ నిర్వహణ కోసం అనువైన స్థలాలను మంత్రి పరిశీలించారు.



16 లో..

## ప్రశ్నించే గొంతులను అణగదొక్కుతారా?

- లిక్కర్ మాఫియాతో లింకులున్న కవితపై చర్యలేవీ
- దృష్టి మరల్చడానికే బండి సంజయ్ హౌజ్ అరెస్ట్
- తెలంగాణ పాలిట శాపంగా కెసిఆర్
- బిజెపి నేత దాసోజు శ్రావణ్ కుమార్

2 లో..

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** వినాషకాలే విపరీతి బుద్దిగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఎనిమిదిన్నరేళ్లుగా తెలంగాణ రాష్ట్రం పాలిట శాపంగా మారారని బిజెపి సీనియర్ నేత దాసోజు శ్రావణ్ దుయ్యబట్టారు.



# మానవ సంబంధాలు మాయమవుతున్న వేళ

మొదటి పేజీ తరువాయి

భారతీయ సంస్కృతీ సాంప్రదాయాల్లో వివాహ బంధానికి అత్యంత ప్రాముఖ్యత ఉన్నప్పటికీ వివాహ బంధానికి అక్రమ సంబంధాలు బలహీనం చేస్తున్నాయి. వరుస సంఘటనలు వివాహ వ్యవస్థకు పెనుసవాళ్లను విసురుతున్నాయి. ఒకనాడు ఇంట్లో ఎక్కడో మూలన పడి ఉండే ఫోన్ అవసరాన్ని బట్టి ఉపయోగించే వారు. కానీ ఇప్పుడు బెడ్‌రూంలో సెల్‌ఫోన్ కూడా ఓ భాగమై ఆరని చిచ్చు రాజేస్తుంది. మానవ సంబంధాలకు పునాది నమ్మకం అయితే ఇప్పుడు ఆ నమ్మకాన్ని పెనుభూతమై సెల్‌ఫోన్ మింగేస్తోంది. అనుమానం అనే పెనుభూతాన్ని తెరపైకి తెస్తోంది. ఫలితంగా సమాజంలో పరిస్థితులు పూర్తిగా మారిపోయి దీనికి తోడు రాంగ్ కాల్స్, పాత పరిచయాలకు సెల్‌ఫోన్ వేదికయ్యింది. ఇంకే ముంది ఈ విషయాలు కాస్త ఇంట్లో వారికి తెలిస్తే మొదట ఏం లేదని దాటవేయడం.. ఆ తర్వాత ఆత్మహత్య చేసుకుంటా అని బెదిరించడం పరిస్తితులు మరీ చేయి దాటితే చంపడం లేదా చావడం ఒక ట్రెడిషన్‌గా పెట్టుకుంటున్నారు. సోషల్ మీడియా, సినిమాల ప్రభావం ప్రస్తుత పరిస్థితుల్లో ఏమీ తెలియని వారికి అవలీలగా అన్నీ నేర్పిచ్చేస్తోంది. అందులో ఉన్న మంచి కంటే ఎక్కువగా చెడునే 90 శాతం మంది ప్రజలు అవగతం చేసుకుంటున్నారు. ఉమ్మడి కుటుంబాలు చాలా వరకు ఎప్పుడో కనుమరుగయ్యాయి. ఈ క్రమంలో చెప్పే వారు లేక ఒంటరిగా జీవిస్తూ పచ్చని కాపురాల్లో సెల్‌ఫోన్ అనే నిప్పు పెట్టుకుని జీవితాలను ఆగమాగం చేసుకుంటున్నారు.

**సెల్‌ఫోన్ వేదికగానే... ఏడడుగుల బంధానికి ఏడు సార్లు స్కెచ్:** చదువుకునే సమయంలో పరిచయమైన స్నేహితుడు లైఫ్‌లోకి రీ ఎంట్రీ ఇవ్వడంతో తాళి కట్టిన భర్తను కడతేర్చి కటకటాల పాలయ్యారు. వివాహేతర సంబంధాలే హత్యల వరకు దారి తీస్తుండడం ఆందోళనకర పరిణామాలే.. భర్త రాజేందర్‌ను హతం చేసేందకు ప్రియుడు బండం రాజుతో చేయి కలిపింది. ఈ క్రమలో ఓసారి నైట్ డ్యూటీకి వెళ్లి వస్తుండగా రాజేందర్‌ను బండరాయితో కొట్టి చంపేందుకు ప్రయత్నించిప్రియుడు విఫలమయ్యాడు. ఆ తర్వాత సయ్యద్ గులాం సాయంతో రాజేందర్ ఇంటి గేట్‌కు కరెంట్ సరఫరా చేసి షాక్‌తో చనిపోయేలా ప్రయత్నించారు. మరో ఇద్దరి స్నేహితుల సహకారంతో మూడోసారి రాజేందర్ డ్యూటికి వెళ్తుండగా అతని వాహనాన్ని ఢీకొట్టినప్పటికీ రాజేందర్ క్షేమంగా బయటపడ్డాడు. మరోసారి రాజేందర్‌ను లిఫ్ట్ అడిగి మరీ అతన్ని చంపే ప్రయత్నం చేయిగా బైక్ పడేసి అక్కడి నుంచి పారిపోవడంతో సేఫ్ అయ్యాడు. ఇంకోసారి కారుతో ఢీ కొట్టగా స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. తుపాకీతో చంపేందుకు ప్రయత్నించినా సఫలం కాలేదు. చివరకు నిద్రిస్తున్న రాజేందర్‌ను తుపాకీతో కాల్చి చంపారు.. రవళి, బండం రాజులు చెన్నూరు సమీపంలోని కిష్టంపేటలో పదోతరగతి వరకు చదువుతుండగా ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఆ తర్వాత కలుసుకోవడానికి వీలు కాలేదు. పెళ్లైన తర్వాత 8 నెలల క్రితం రవళి, రాజులు మొబైల్‌ఫోన్ వేదికగా ఇన్‌స్ట్రాగ్రాంతో మళ్లీ కలుసుకున్నారు. పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. వారికి అడ్డుగా ఉన్న రవళి భర్తను కడతేర్చారు. మూడు ముళ్ల ఏడడుగుల బంధాన్ని ఏడు సార్లు మర్డర్స్ స్కెచ్ వేసి తెరదింపి తెంచేసారు. కలకాలం కలిసుండాల్సి న దంపతులు వివాహ వ్యవస్థపై గౌరవం పెంచుకుంటే పరిస్థితులు మారే అవకాశాలున్నాయి. బంధాలు, బాంధవ్యాలకు విలువనిస్తేనే కుటుంబాలు సుఖసంతోషాలతో వెల్లివిరుస్తాయి.

# ప్రశ్నించే గొంతులను అణగదొక్కుతారా?

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో కెసిఆర్‌తో పాటు ఆయన కుటుంబం నిరంతర దోపిడీ, అవినీతి, అరాచకానికి పాల్పడుతూ ప్రశ్నించే బండి సంజయ్ గొంతును అణగదొక్కుతున్నారని ప్రజలు గమనించాలన్నారు. మంగళవారం కరీంనగర్‌లోని బండి సంజయ్ ఇంటి వద్ద మీడియాతో మాట్లాడారు. 21 రోజులుగా కాళ్లకు బలపం కట్టుకుని ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే పాదయాత్ర చేస్తున్న బండి సంజయ్‌ని పోలీసులతో ఎలా నిర్బంధిస్తారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రతిష్టను దిగజార్చేలా కెసిఆర్ కూతురు ఢిల్లీలో లిక్కర్ మాఫియా డాన్‌గా వ్యవహరిస్తుండగా ప్రజల దృష్టిని మరల్చేందుకే బండి సంజయ్‌పై అణచివేత ధోరణికి, అక్రమ అరెస్టులు పాల్పడుతున్నారని ఆరోపించారు. డ్రగ్స్, లిక్కర్, స్యాండ్ మాఫియా అంతా కెసిఆర్ కుటుంబానికేదన్నారు. బిజెపి కచ్చితంగా కెసిఆర్‌ను గద్దె దించుతుందన్నారు. జైలులో ఉండాల్సి న కెసిఆర్, కవితలకు మంత్రులు, ఎమ్మెల్యేలు హారతులు పట్టి సంఘీభావం తెలుపుతుండడం సిగ్గుచేటన్నారు. తాటాకు చప్పుళ్లకు కుందేళ్లు కూడా బెదరవని కల్వకుంట్ల కుటుంబం గుర్తుంచుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో పాదయాత్రను ఆపే ప్రసక్తే లేదన్నారు. లిక్కర్ మాఫియాకు, అణచివేత ధోరణికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేస్తామన్నారు. తెలంగాణ ప్రజల సొమ్మును కెసిఆర్ కుటుంబం దోచుకు తింటుందన్నారు. కెసిఆర్ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి నేతలు కపిలవాయి దిలీప్, దరువు ఎల్లన్న తదితరులున్నారు.

# ప్రజాసంగ్రామయాత్రను ఆపే ప్రసక్తే లేదు

మొదటి పేజీ తరువాయి

శాంతియుతంగా నిర్వహిస్తున్న పాదయాత్రను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికే తీరని మచ్చ అన్నారు. టిఆర్ఎస్ రాళ్ల దాడి చేసినా ప్రతిఘటిస్తూ ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. టిఆర్ఎస్ గుండాలను వదిలి బిజెపి శ్రేణులను అక్రమంగా అరెస్టులు చేయడం సమంజసం కాదన్నారు. టీఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను, అవినీతి అక్రమాలను ఎండగడుతూనే ఉంటామన్నారు. పాదయాత్ర ఎక్కడ అడ్డుకున్నారో అక్కడి నుంచే తిరిగి మొదలుపెడతానని స్పష్టం చేశారు. ప్రజాసంగ్రామ యాత్ర యథావిధిగా భద్రకాళి ఆలయం వరకు కొనసాగుతుందని, ఇందులో ఎటువంటి మార్పు లేదని ఆయన తెలిపారు. శాంతియుతంగా నిర్వహిస్తున్న పాదయాత్రను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికే తీరని మచ్చ అని సంజయ్ ధ్వజమెత్తారు. మూడో విడత ముగింపు సభకు జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా కూడా హాజరవుతారని వెల్లడించారు. పాదయాత్రకు అడ్డంకులు సృష్టిస్తున్న టిఆర్ఎస్ పార్టీపై న్యాయపోరాటం చేస్తామన్నారు. పాదయాత్రకు భద్రత ఇవ్వాల్సి న బాధ్యత పోలీసులదేనన్నారు. ముఖ్యమంత్రికి దమ్ముంటే పోటీగా పాదయాత్ర చేసి 8 ఏళ్లలో తెలంగాణలో సాధించిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలన్నారు. పాదయాత్రను అడ్డుకుని ప్రభుత్వం పెద్ద తప్పు చేసిందని, భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. యుద్ధం మొదలైన తరుణంలో రాష్ట్రంలోని బిజెపి కార్యకర్తలు, యువత పాదయాత్రకు తరలిరావాలని, కేసులు, అరెస్టులకు భయపడవద్దన్నారు. లిక్కర్ స్కాంలో కవితతో పాటు కాంగ్రెస్ ప్రమేయం కూడా ఉందని, ఈ అక్రమ వ్యవహారంతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని విచారణ చేయాలన్నారు. తన పాదయాత్రకు కేంద్ర బలగాలను పంపించాలని లేఖ రాసినట్లుగా జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని కొట్టిపారేశారు. బిజెపి కార్యకర్తలే బలగాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అవినీతి బండారం బయటపెడుతున్నామనే అక్కసుతోనే బిజెపి చేపట్టిన యాత్రకు అడ్డంకులు సృష్టిస్తున్నారని ప్రజలు గమనించాలన్నారు.

# కానిస్టేబుల్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

### 27 వేల మంది అభ్యర్థులకు 55 కేంద్రాలు ఏర్పాటు

### సిపి సత్యనారాయణ

**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:** పోలీసు కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 55 పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, బయో మెట్రిక్ విధానంతో పారదర్శకంగా పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంధర్భంగా ఇన్విజిలేటర్లు, అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. పరీక్ష పూర్తయ్యేంతవరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రవేశద్వారం వద్ద అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. 27వేల మందికి పైగా అభ్యర్థులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు ఉదయం 9 గంటలకే చేరుకోవాలని సూచించారు. పోలీసు ఉద్యోగాల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. అడిషనల్ డిసిపి చంద్రమోహన్, రీజినల్ కో ఆర్డినేటర్ శ్రీలక్ష్మి, సతీష్, ఎస్ఐలు పాల్గొన్నారు..



# జగిత్యాలలో ఘనంగా రమణారావు జన్మదిన వేడుకలు

### ఆసుపత్రిలో,ఆవాసాలలో పండ్ల పంపిణీ

### జగిత్యాల ప్రెస్ క్లబ్‌కు మైక్‌సెట్ అందించిన ఓరుగంటి అభిమానులు



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉద్యమకారుడు,సీనియర్ టిఆర్ఎస్ నాయకులు ఓరుగంటి రమణారావు 58వ జన్మదిన వేడుకలును మంగళవారం అభిమానులు ఘనంగా నిర వ్రహి ంచారు.ఈ జన్మదినాన్ని పురస్కరించుకొని అభిమానులు,అనుచరులు విద్యానగర్‌లోని రామాలయంలో పూజలు నిర్వహించి,కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం జిల్లా ఆసుపత్రిలో,మాతా శిశు ఆసుపత్రిలో రోగులకు భోజనాలు,పండ్లు పంపిణీ చేశారు.అలాగే వాలీ ్మకీ ఆవాసంలో ఒక్కరోజు ఖర్చు కింద 3 వేల రూపాయలు అందజేశారు.జగిత్యాల ప్రెస్ క్లబ్‌కు మైక్ అవసరాన్ని గుర్తించి ఓరుగంటి అభిమానులు 10 వేల రూపాయలు విలువైన హ్యాండ్ మైక్ సెట్‌ను ప్రెస్ క్లబ్ భాధ్యులకు అందజేశారు.ఈ సందర్బంగా ఓరుగంటి అభిమానులు మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో క్రియాశీలక పా త్ర పోషించారని,ప్రజాసేవే ధ్యేయం,ప్రజా సంక్షేమం లక్ష్యంగా ప్రజలకు సేవ చేయడంతో పాటు,ఏ అవసరమున్న తక్షణమే సమన్య పరిష్కారానికి కృషి చేసే నాయకుడని ఓరుగంటి రమణ రావును కొనియాడారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రెస్ క్లబ్ బాద్యులు,ప్రాతికేయులతో పాటు అభిమానులు,నాచుపెల్లి రెడ్డి,ముస్కరి బాలాజీ,ప్రభాకర్ రావు,చిత్తారి మధుకర్,సిరికొండ సింగారావు,శేఖర్,రాజిరెడ్డి,శ్రీనివాస్,బైర్నేని రాజేశ్వర్ రావు,చందసాయి కుమార్,జంగ గణేష్,నరేష్,శంకర్,సురేష్‌లు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

### పలువురు పార్టీలో చేరిన వారికి ఆహ్వానం



**చిగురుమామిడి, ప్రభాతవార్త** చిగురుమామిడి మండల టీఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ మంగళవారం రోజున పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్యతో కలిసి ప్రారంభించారు. అనంతరం బీజేపీ నుండి నూతనంగా టీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. వివిధ గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా ఈ సందర్భంగా అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో అందరు కలిసి కట్టుగా పనిచేయాలని, తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, సింగిల్‌విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, సాంబారి కొమురయ్య, పన్యాల శ్యాంసుందర్‌రెడ్డి, చిటుమల్ల శ్రీనివాస్, రామోజు కృష్ణమాచారి, కత్తుల రమేష్, బుర్ర శ్రీనివాస్, బెజ్జంకి అంజయ్య, అందె సుజాత, ఆకవరం భవాని, చెప్యాల మమత, పీచు లీల, పెసరు జమున, పెనుకుల తిరుపతి, బెజ్జంకి రాంబాబు, ఎండీ సర్వర్‌పాషా, కల్వల రాజేశ్వర్‌రెడ్డి, చెప్యాల శ్రీనివాస్, పెద్దపల్లి అరుణ్‌కుమార్, బోయిని మనోజ్, అన్నాండ్ల సత్యనారాయణ, పెసరు రాజేశం, కనగండ్ల అజేయ్, తాళ్ళపెల్లి సంపత్, తిరుపతి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, పార్టీ గ్రామశాఖ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్ సిఐగా రాజ్‌కుమార్

**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:** కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని మానకొండూర్ సిఐగా రాజ్‌కుమార్ బదిలీ చేస్తూ కరీంనగర్ సిపి సత్యనారాయణ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత 14 నెలలుగా మానకొండూర్ సిఐగా పనిచేస్తున్న కృష్ణారెడ్డి రామగుండం కమిషనరేట్‌లోని టాస్క్‌ఫోర్స్‌కు బదిలీ చేశారు. సిఐగా రాజ్‌కుమార్ రామగుండం కమిషనరేట్‌లోని టాస్క్‌ఫోర్స్ సిఐగా విధులు నిర్వహించారు.



# పోలీసులు పట్టుకున్న పిడిఎస్ బియ్యంతో బయటపడుతున్న బండారం

## - పట్టుబడ్డ వాహనం బియ్యం సరఫరా చేసే కాంట్రాక్టర్‌దే

<u>మంథని రూరల్ - ప్రభాతవార్త</u>

మంథని ప్రాంతంలో గతకొంతకాలంగా గుట్టుచప్పుడు కాకుండా నడుస్తున్న పిడిఎస్ బియ్యం అక్రమరవాణా వ్యవహారం ఒక్కొక్కటిగా బయట పడుతుంది. మంథని పట్టణంలోని శ్రీపాద కాలనిలో సోమవారం తెల్లవారుజామున మంథని పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో అనుమానస్పద స్తితిలో పార్కింగ్ చేసి ఉన్న రెండు వాహనాలు ఎపి20వి 8469 నంబర్‌గల లారీ, అదేవిధంగా టిఎస్ 22టి 9467 నంబర్‌గల ట్రాలీలను తనిఖీ చేయగా వాటిలో పిడిఎస్ బియ్యం అక్రమంగా 30క్వింటాళ్ల మేరకు తరలిస్తున్నట్లు తేలింది. దీనితో పోలీసులు ఆ వాహనాలను పోలీసుసేషన్‌కు తరలించి కేసు నమోదు



చేశారు. కాగా పోలీసులు రేషన్‌బియ్యంతో పాటు పట్టుకున్న లారీ మంథని ఎంఎస్ఎల్ పాయింట్ నుండి మంథని డివిజన్‌లోని నాలుగు మండలాలకు రేషన్‌బియ్యం సరఫరాచేసే స్టేజి2 కాంట్రాక్టర్‌కు చెందినట్లుగా ఆర్‌సి బుక్‌ద్వార తేలింది. దీనితో ఈ అక్రమంగా తరలిపోతున్న రేషన్ బియ్యం వెనుక పలువురు పెద్దలు ఉన్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా గత కొద్ది నెలల నుండి మంథని సివిల్‌సప్లైగోదాం కేంద్రంగా కొంత మంది బినామి కాంట్రాక్టర్లు ఇష్టాను సారంగా పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు మీడియాలో పత్రికల్లో, సోషల్ మీడియాలో వచ్చిన విషయం తెలిసిందే. కాగా అక్రమంగా రేషన్‌బియ్యంతో పాటు పట్టు బడ్డ లారీ సివిల్‌సప్లై కంట్రాక్టర్‌దిగా తేలటంతో సర్కారు బియ్యం బహిరంగంగా తరలిపోతున్న వైనం బయట పడింది. కాగా రెవెన్యూ అధికారులు, పోలీసులు లారీ యజమానిపైన 6ఏ కేసు నమోదు చేయాల్సి ఉంటుంది. లారీ యజమానిపైన 6ఏ కేసు నమోదు చేస్తే సదరు కాంట్రాక్టర్ కాంట్రాక్టు రద్దుచేసే అవకాశం ఉంది. అందుచేత పెద్దఎత్తున పైరవీ చేస్తు ఈ కేసునుండి సదరు కాంట్రాక్టర్ తప్పించుకోవటానికి అనేక పాట్లు పడుతున్నట్లు తెలుస్తుంది. అదేవిధంగా అక్రమంగా రేషన్‌బియ్యం తరలిస్తూ పట్టుబడిన వాహనాల యజమానులపైన 6ఏ కేసు నమోదు చేయాలని పలువురు కోరుతున్నారు. కాగా ఈ కేసు ఎటు దారితీస్తుందో వేచిచూడాలి.

## కళాశాలల బంద్ విజయవంతం

<u>చొప్పదండి ప్రబాతవార్త:</u>




ఎబివిపి చొప్పదండి శాఖ ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్రశాఖ తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త ఇంటర్మీడియట్ కళాశాలల బంద్ విజయవంతం అయ్యింది. ఈ మేరకు పట్టణంలోని, మండల పరిదిలోని జూనియర్ కళాశాలలు బంద్ చేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి రేషవేణి వేణు మాట్లాడుతూ ఇంటర్ విద్యల కార్పోరేట్ శక్తుల మితి మీరిన ఆగడాలను రామంతాపూర్ నారాయణ కళాశాల ఉదంతమే నిదర్శనమనిఅన్నారు. అధిక ఫీజులతో తల్లిదండ్రుల రక్తం పీలుస్తూ విద్యార్థుల ప్రాణాలను బలిగొంటున్న కార్పోరేట్ విద్యాసంస్థలను నిషేదించాలని డిమాండ్ చేశారు. ఇంటర్ విద్య కార్పోరేట్ కబంధ హస్తాల నుండి పరిరక్షించాలని ఫీజుల కోసం సర్టిఫికెట్స్ ఇవ్వని యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు. ఇంటర్ బోర్డు నిర్దేశించిన ఫీజులతోనే విద్యార్థులు సర్టిఫికెట్స్ పొందే విధంగా జిఒ విడుదల చేయాలని అన్నారు. అధిక ఫీజులను వసూలు చేస్తున్న కళాశాలలు సీజ్ చేసి కఠినంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు గుంట మహేష్, పిట్టల శ్రీను, మనోజ్, వెంకటేష్,పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతలు, నియామకాలు షెడ్యూల్ విడుదల చేయాలి

<u>చొప్పదండి ప్రభాతవార్త:</u>



చొప్పదండి మండల కేంద్రంలోని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం చెపట్టారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల తిరుపతి మాట్లాడుతూ రాష్ట్ర విద్యారంగంలో నెలకొన్న సంక్షోభ పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. నాలుగేండ్లుగా బదిలీలు, ఏడెండ్లుగా పదోన్నతులు, పదెళ్లుగా పర్యవేక్షణ అధికారులు నియమకాలు లేక పాఠశాల విద్యా వ్యవస్థ కుంటు పడిందని తెలిపారు. సబ్జెక్టు టీచర్ల కొరతతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, స్కావెంజర్‌లను నియామకము చేయకపోవడంతో పాఠశాలలో శుభ్రతతో కరువైందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల తిరుపతి, డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి సముద్రాల అంజయ్య, డిటిఎఫ్ మండల శాఖ అద్యక్షులు గుర్రాలశ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి క్యాదాసి రాజు, అడిట్ కమిటి కన్వీనర్ గౌడ వెంకటస్వామి, ముద్దసాని శ్రీనివాస్, కొండ రవి, సంగపట్ల సురేందర్, జయ, సింగిరెడ్డి సుజాత, విమల, అంజనేయమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి డిస్పెన్సరీలో ముగ్గురికి కరోనా నిర్ధారణ

<u>రామగిరి-ప్రభాతవార్త</u>

రామగిరి మండలంలోని సెంటినరీకాలనీ సింగరేణి డిస్పెన్సరీలో మంగళవారం నిర్వహించిన కరోనా వ్యాధి నిర్ధారణ టేస్టుల్లో ముగ్గురిలో వ్యాధి నిర్ధారణ అయినట్లు ఆర్జీ3 ఏరియా అధికార ప్రతినిధి తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని సెంటీనరీకాలనీలో ఉన్న డిస్పెన్సరీలో మొత్తం 07 గురికి వైద్యులు కరోనా నిర్ధారణ పరీక్షలను నిర్వహించగా ముగ్గురికి వ్యాధి నిర్ధారణ కావడంతో వారికి మందులను ఇచ్చి హోం క్వారెంటెన్‌లో ఉంచినట్లు తెలిపారు. అదే విధంగా ప్రతి ఒక్కరు మాస్కును ధరింస్తూ సామాజిక దూరం పాటించాలని ఆర్జీ3 ఏరియా అధికార ప్రతినిధి కోరారు.

## 50మందికి కరోనా బూస్టర్ డోస్

<u>రామగిరి-ప్రభాతవార్త</u>



కరోనా వైరస్ నివారణలో భాగంగా రత్నాపూర్ గ్రామంలోని పంచాయితీ కార్యలయంలో మంగళవారం 50 మంది గ్రామస్తులకు బూస్టర్ డోస్‌ను వైద్యాధికారి బండి నీలిమ ఆధ్వర్యంలో ఇచ్చారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని రత్నాపూర్ పంచాయితీ కార్యలయంలో గ్రామంలోని పలువురు కరోనా వైరస్ నివారణలో భాగంగా గతంలో రెండు డోసులను తీసుకున్న వారిలో 50 మందికి బూస్టర్ డోస్ ఇచ్చారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా తప్పకుండా బూస్టర్ డోసును తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామా సర్పంచ్ పల్లె ప్రతిమ, ఏఎన్‌ఎంలు శారధ, రాణి, ఆశా వర్కర్లు స్వరుప, విజయలక్ష్మి, గ్రామా కార్యదర్శి, తదితరులున్నారు.

## జీవో 69ను వెంటనే రద్దు చేయాలి

<u>పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.</u>



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 69 జీవోను వెంటనే రద్దు చేయాలని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు చెల్లోజు రాజు డిమాండ్ చేశారు. మంగళ వారం ప్రెస్‌క్లబ్‌లో జిల్లా అధ్యక్షుడు బీమోజు సురేందర్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవో 69తో 5 హెచ్‌పి విద్యుత్ కంటె అధికంగా వాడితే విద్యుత్ అధికారులు, ఫారెస్ట్ అధికారులు దాడులు చేస్తున్నారని, దీంతో కార్పెంటర్ల జీవితాల్లో చీకట్లు కమ్ముకున్నాయని అన్నారు. ఆ జీవో స్థానంలో 55 జీవోను యథావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు రామగిరి చంద్రమౌళి, గర్రెపల్లి శ్రీనివాస్, రేవెళ్లి రమేష్, ఏలేశ్వరం సత్యబాబు, సీపల్లి శ్రీనివాస్, దోనూరి బుచ్చిబాబు, అబ్బోజు సత్యనారాయణ తదితరులున్నారు.

## ఎలిగేడులో కుటుంబ నియంత్రణ శిభిరం

<u>ఎలిగేడు,ప్రభాతవార్త :</u>

ఎలిగేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం మగవారికి ఎంఎస్‌వి పద్ధతి ద్వారఆ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఎలిగేడు మండల వైద్యాధికారిని నిస్సీక్రిస్టీనా తెలిపారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకునే వారు మీ గ్రామంలో ఉన్న ఆశా కార్యకర్తను సంప్రదించాలని సూచించారు.

## పలుకుటుంబాలను పరామార్శించిన జడ్పీచైర్మన్

<u>మంథని రూరల్ - ప్రభాతవార్త</u>



మంథని పట్టణంలో జడ్పీచైర్మన్ పుట్ట మధు మిత్రుడు అవధాన్ల రాజశేఖర్‌శర్మ త అవధాన్ల రాధ ఇటీవల మృతిచెందగా మంగళవారం జడ్పీచైర్మన్ వారి కుటుంబ సభ్యులను పరామార్శించారు. అదేవిధంగా మండలంలోని నాగారం గ్రామంలో ఈర్ల రాజమ్మ, బూడిద నగేశ్ ఇటీవల మరణించగా వారి కుటుంబసభ్యులను పరామార్శించారు. అదేవిధంగా ధర్మారం గ్రామంలో దాపు శ్రీనివాస్‌రెడ్డి, పులగోర్ల కనకమ్మ, తొంబరపు సర్వేష్, అడ్డూరి మల్లయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామార్శించారు. ఆయనతో పాటు సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఆకుల కిరణ్, ఏగోలపు శంకర్‌గౌడ్, మాజీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, సర్పంచ్ రవితో పాటు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రచ్చపల్లి - సూరయ్యపల్లి రోడ్డు మరమ్మత్తులు

<u>మంథని రూరల్ - ప్రభాతవార్త</u>

మంథని మండలంలోని సూరయ్యపల్లి నుండి రచ్చపల్లి ఆర్‌అండ్ఆర్ కాలనీ మద్య ఉన్న రోడ్డు పూర్తిగా గుంతలపడి వాహనాలు నడవటానికి



ఇబ్బంగా ఉండటంతో రచ్చపల్లి సర్పంచ్ కనవేన శ్రీనివాస్ మంగళవారం స్వయంగా ట్రాక్టర్‌లతో మట్టిని తీసుకవచ్చి గుంతల్లో పోసి రోడ్డును బాగుచేశారు. రచ్చపల్లి ఆర్‌అండ్ఆర్ కాలనీ కి వెళ్లే దారి అధ్వాన్నంగా ఉండటంతో ఆటోలతో పాటు ఇతరాత్ర వాహానాలు నడవటానికి కష్టంగా ఉండటంతో రోడ్డును బాగుచేయాలని వాహనాల యజమానులు సర్పంచ్ శ్రీనివాస్‌ను కోరగా వెంటనే స్పందించి ట్రాక్టర్లతో మట్టిని తీసుకవచ్చి రోడ్డుపైన ఉన్న గుంతలను పూడ్చివేశారు.తమ సమస్యను వెంటనే పరిష్కరించిన సర్పంచ్ కనవేన శ్రీనివాస్‌కు వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## పదోవ గనిలోంచి గ్యాస్‌లీక్

### చాకచౌక్యంగా వ్యవహరించి అరికట్టిన అధికారులు

<u>రామగిరి-ప్రభాతవార్త</u>

సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని మూసి వేయబడిన 10వ గనిలోంచి సోమవారం రాత్రి గ్యాస్‌లీక్ అయ్యింది గమనించి కార్మికులు అధికారులకు సమాచారం ఇవ్వడంతో అప్రమత్తమైన అధికారులు చాకచౌక్యంగా వ్యవహరించిన ఎలాంటి ప్రమాదం జరుగకుండా గ్యాస్‌లీక్‌ను అరికట్టారు.వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా పరిధిలో 10వ గని ఉంది. అయ్యితే ఈ గనిలోంచి గత రెండు సంవత్సరాల క్రితం వరకు నిల్వ ఉన్న బొగ్గు ఉత్పత్తి బయటకు తీయ్యడం పూర్తి కావడంతో గనిలో ఉత్పత్తికి సంబంధించి పనులను అపేసారు. అయ్యితే అందులో ఉన్న మిషనరీ, యంత్రాలను బయటకి తీయ్యడంతో పాటు, అందులో కొన్ని నీటి నిల్వల ప్రదేశాల్లో చెక్ డ్యాంమ్‌లను యాజమాన్యం కడుతుంది. సోమవారం రాత్రి 4వ సీమ్, 27 డిప్, 51వ లెవల్ ప్రాంతంలో కొత్త విషయువు (గ్యాస్) కార్బన్ మోనాకైడ్ తదితర వాయువులు వెలువడంతో గమనించి పలువురు కార్మికులు అధికారులకు సమాచారం ఇవ్వడంతో వేంటనే అప్రమత్తమై డైరెక్టర్ ఆపరేషన్స్ సావాల్గే చంద్రశేఖర్‌తో పాటు జీయం సేప్టీ కార్పొరేట్ కె. గురువయ్య, ఏపిఏ (ఆర్జీ3 ఇంచార్జీ) జీయం ఎన్‌డికె. శ్రీనివాస్‌ల సూచనలతో చాకచౌక్యంగా వ్యవహరించిన అధికారులు తక్షణంమే జీయం సేఫ్టీ ఆర్‌జి రీజియన్ ఎన్. వెంకటేశ్వర రావు, జీయం సేఫ్టీ బెల్లంపల్లి రీజియన్ జనానంద్‌ల పర్యవేక్షణలో రెస్క్యూ సిబ్బంది ఆధ్వర్యంలో 3ఎస్, 4ఎస్ సెక్షన్ లైజేషన్ గోడలను కట్టి విషయువు (గ్యాస్) వాయువులను అరికట్టారు.

## సింగరేణి ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్టు వర్కర్స్‌ను తొలగించడం సరికాదు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖనిలోని సింగరేణి రామగుండం రీజియన్ ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్టు వర్కర్స్ ను తొలగించడం సరికాదు తెరాసా అనుబంధ కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు అన్నారు. కాంట్రాక్టు కార్మికులను తొలగించడంపై వారు తీవ్రంగా ఖండించారు. 2018 సంవత్సరంలో సింగరేణి ఏరియా ఆసుపత్రిలో కాంట్రాక్టు కార్మికుల ద్వారా వార్డ్ బాయ్స్ నియామకం జరిగిందని, ఈ వార్డు బాయ్స్ కు కాంట్రాక్టర్ మారితే కాంట్రాక్టు కార్మికులు ఎప్పటికీ విధులు నిర్వహించుకోవచ్చని చెప్పి విధుల్లోకి తీసుకున్నారని తెలిపారు. కోవిడ్ మొదటి దశలో, రెండవ దశ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వీరు శ్రమించి విధులు నిర్వహించారని, సింగరేణి కార్మికు లకు, వారి కుటుంబాలకు ఎంతో సేవ చేశారని అన్నారు. సింగరేణి పర్మినెంట్ కార్మికులు విధుల్లోకి చేరడంతో కాంట్రాక్టు కార్మికులుగా కొనసాగుతున్న 23 మందిని అకారణంగా, అక్రమంగా విధుల్లో నుంచి తొలగించారని తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఈ విషయంలో మొండిగా వ్యవహరిస్తూ తమ జీవితాలను రోడ్డు పాలు చేసిందని కాంట్రాక్టు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు చొరవ తీసుకొని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

## జిఎం స్టోర్స్‌కు సత్కారం

మైటెంక్షయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

మొట్టమొదటిసారిగా సింగరేణి ఆర్జీ 2 ఏరియాను సందర్శించిన సందర్భంగా జిఎం స్టోర్స్ బసివి రెడ్డిని ఆర్జీ 2 జిఎం టి.వెంకటేశ్వర్ రావు మంగళవారం పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానించి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆర్జీ 2 ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ, ఓసిపి 3 పివో మోహన్ రెడ్డి, ఓసిపి 3 పిఇ కె.దుర్గాప్రసాద్, హంటి డిజిఎం నాగరాజు, ఐఇడి డిజిఎం మురళీ క్రిష్ణ తదితరులున్నారు.

## ఘనంగా ముగింపు ఉత్సవాలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని వెంకటాపూర్ గ్రామ పంచాయతీ పాలవర్గం ఎంపీపీ తోట నారాయణ అధ్వర్యంలో ప్రభుత్వం పాఠశాలలో 75వ భారత స్వాతంత్ర వజ్రోత్సవాలో భాగంగా ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడం రన్,ముగ్గుల పోటీలు,పలు ఆటలకు పోటీలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ,తాసిల్దార్ రాజేష్,ఎంపీడీఓ నీరజ లు మాట్లాడుతూ మన భారత దేశం చాల గోప్పదని ఎందరో స్వాంతత్ర భారత సమరయోధుల ప్రాణత్యాగం వల్లనే స్వతంత్ర వచ్చిందన్నారు.నేటి బాలలే రేపటి పౌరులని ప్రతి ఒక్కరు విద్యార్థులు చదవు పాటు దేశభక్తి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట శారదలింగారెడ్డి, ఉపసర్పంచ్ ముస్తాఫా,కార్యదర్శి నరేష్,ఆర్.ఐ మైమద్,ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు,యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలను పర్యవేక్షించిన సిఐ ఉపేందర్

ముస్తాబాద్, ప్రభాతవార్త :



క్షేత్ర స్థాయిలో శాంతి భద్రతలను పర్యవేక్షించడంలో భాగంగా మండలంలో పర్య టించిన సిఐ ఉపేందర్ రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణా మాల నేపథ్యంలో గానీ ఇతరత్రా కారణాల వల్ల గానీ జన జీవనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఎస్ఐ వెంకటేశ్వర్లుకు సూచించారు. మండలంలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు రక్షణ కల్పించడం కోసమే పోలీసులు నిరంతరం కృషిచేస్తున్నామని అన్ని వర్గాల వారు పోలీసులకు సహకరించాలని తెలిపారు.

## రాజాసింగ్‌ను రాష్ట్ర బహిష్కరణ చేయాలి

చొప్పదండి ప్రభాతవార్త:



బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్‌ను రాష్ట్ర బహిష్కరణ చేయాలని ముస్లీం మైనార్టీ మండలశాఖ అధ్యక్షులు ఎండి జహీరోద్దీన్ ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజాసింగ్ వ్యాఖ్యలు మతాల మధ్య చిచ్చు పెట్టే విధంగా ఉన్నాయని అన్నారు. అన్నదమ్ముల్లాగా కలిసి ఉన్న వారిలో ఆయన మాటలు అల్లర్లు సృష్టించడమే ధ్యేయంగా ఉన్నాయని అన్నారు. విద్వేషాలు రెచ్చగొడుతూ పదే పదే అదేవిధంగా ప్రవర్తిస్తున్న రాజాసింగ్‌నుతక్షణమే రాష్ట్ర బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు.

## రోడ్డు కోసం చేపడుతున్న పాదయాత్రకు తరలిరండి

**- ఎస్‌పి జిల్లా అధ్యక్షులు తిరుపతి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



చాలా ఏళ్లుగా ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురవుతున్న జూలపల్లి - పెద్దపల్లి డబుల్ రోడ్డు నిర్మాణం కోసం చేపడుతున్న పాదయాత్రకు ప్రజలు తరలి రావాలని సమాజ్ వాది పార్టీ జిల్లా అధ్యక్షులు మారం తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకులు పట్టించుకోకపోవడం వల్ల రెండు సార్లు సర్వే జరిగినప్పటికీ నిర్మాణ పనులు మాత్రం ప్రారంభవలేదని పేర్కొన్నారు. సరైన రోడ్డు మార్గం లేకపోవడం వల్ల చాలా మంది ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోయారని, వైద్యం కోసం పెద్దపల్లికి వచ్చే వారికి ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతుకుల రోడ్డు వలన వాహనదారులు, ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఈ నెల 25న జూలపల్లి నుంచి పెద్దపల్లి వరకు పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా నాయకులు ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు సమావేశంలో నాయకులు కముటాల నర్సయ్య, తాత సదానందం, బత్తిని లక్ష్మణ్, మారం వెంకట రమణ, మారం రమేష్, కొరివి పవన్, గంగిపల్లి అజయ్, మారం ఓం ప్రకాష్ తదితరులున్నారు.

## ముస్తాబాద్‌లో జూనియర్ కళాశాలల బంద్ విజయవంతం

**- కార్పోరేట్ కళాశాలల ఆగడాలను నియంత్రించాలి : ధరావత్ ప్రకాష్ నాయక్**

ముస్తాబాద్, ప్రభాతవార్త :




ఏబీవీపీ మండల కోఆర్డినేటర్ దరావత్ ప్రకాష్ నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని కళాశాలల బంద్ నిర్వహించి మాట్లాడుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఇంటర్ బంద్ పిలుపులో భాగంగా కళాశాలల బంద్ నిర్వహించామని రాష్ట్రంలో ఇంటర్ విద్యలో కార్పోరేట్ కళాశాలలపై ప్రభుత్వ నియంత్రణ, ఇంటర్ బోర్డు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నిబంధనలు ఉల్లంఘిస్తూ ధనదాహంతో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా చేస్తూ, రాష్ట్రంలో అనుమతి లేకుండా కొన్ని కళాశాలలు నిర్వహిస్తున్నా వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వ తీరును నిరసిస్తూ మండలంలోని కళాశాలలను ఏబీవీపీ ఆధ్వర్యంలో బంద్ చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలను గుర్తించి కార్పోరేట్ కళాశాలలు ఆగడాలను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల ప్రతిమలను పూజించాలి

చొప్పదండి ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ చొప్పదండి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుల ప్రతిమలను పూజించాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపిపి చిలుక రవీందర్ హజరై మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాల్లో కాలుష్యానికి కారణమయ్యే ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్ధతులను పక్కన బెట్టి పర్యావరణ హిత గణపతులకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. వివిధ రకాల రసాయనాలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పువాటిల్లుతుందని అన్నారు. అనంతరం మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి అధ్యక్షులు నలుమాచు సుధాకర్, కార్యదర్శిగొల్లపెల్లి నరేష్, కోశాధికారి పెద్ది మురళీకృష్ణ, డిస్ట్రిక్ట్ చీఫ్ కో ఆర్డినేటర్ కొల్లూరి ఆనందం, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ పెద్ది లక్ష్మీకాంతం, కొల్లూరి జితేందర్, సభ్యులు, పాత శ్రీనివాస్, దూస రాము, కొల్లూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో విద్య సంస్థల బంద్

చొప్పదండి ప్రభాతవార్త:



ఎమ్మార్పిఎస్ అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో చొప్పదండిమండలంలో అన్ని విద్య సంస్థల బంద్ పాటించారు. రాజస్థాన్ రాష్ట్రంలోని సరస్వతి శిశుమందిర్ స్కూల్‌లో దళిత విద్యార్థి ఇంద్రకుమార్ మెగ్వాల్‌ను చైల్‌సింగ్ అనే ఉపాధ్యాయుడు కులతత్వంతో హత్య చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పిఎస్ చొప్పదండి మండల అధ్యక్షులు కొత్తూరి సదానందం ఆధ్వర్యంలో మండలంలోని అన్ని విద్యా సంస్థలను బంద్ పాటించారు. అనంతరం వారుమాట్లాడుతూ 21వ శతాబ్దంలో కూడా ఇంకా కులహంకారాలు ప్రభుత్వాలే పోషిస్తున్నట్లు కనబడుతున్నాయని అన్నారు. ఒక విద్య బుద్ధులు నేర్పాల్సిన టీచరే ఇలా చేస్తే ఎలా అని, ఇలాంటి వారిపైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చర్యలు తీసుకుంటే ఇలాంటివి భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉంటాయని అలాగే కేంద్ర ప్రభుత్వం బాధింపబడ్డ కుటుంబానికి తక్షణమే ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు కొత్తూరి సదానందం, ఎమ్మార్పిఎస్ యువజన శాఖ లింగంపల్లి శ్రీనివాస్, కనకం శ్రీనివాస్, మాచర్ల ఉదయ్, రామారావు, సాయికుమార్, ప్రశాంత్, యుగేందర్, ఉపేందర్, రుషి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తూ వ్యక్తి మృతి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కుటుంబం

**- దాదాపు పదిహేనేళ్ళ క్రితం అనారోగ్యంతో తల్లి మృతి**

**- ప్రమాదవశాత్తూ తండ్రి మృతితో కన్నీరు మున్నీరవుతున్న పిల్లలు**

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండలంలోని నామాపూర్ గ్రామానికి చెందిన దుద్దెడ నర్సింలు కుందేళ్ళ వేటకు వెళ్లి ప్రమాదవశాత్తూ కాలుజారి కిందపడగా ముక్కు, మొహానికి బలంగా దెబ్బలు తగలడంతో రక్తస్రావం అధికంగా జరిగి అక్కడికక్కడే మృతిచెందాడని కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. మృతుని భార్య అనారోగ్యంతో గత పదిహేనేళ్ళ క్రితం మరణించగా హమాలీ పని, కూలీపనిచేస్తూ ఇద్దరు ఆడ పిల్లలు పెద్ద కుమార్తె రేణుక, చిన్న కుమార్తె నాగలక్ష్మి, కొడుకు పర్శరాములును పెంచి పెద్దచేసి పెద్ద కూతురు వివాహం, కొడుకు వివాహం జరిపించాడు. చిన్న కూతురు నాగలక్ష్మి(18) వివాహం చేయకుండానే ప్రమాదవశాత్తూ నర్సింలు మరణించడంతో తల్లి తండ్రిని కోల్పోయి ఏడుస్తున్న కుటుంబంతో పాటు గ్రామ ప్రజలు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ఈ సంఘటనపై మృతుని కొడుకు పర్శరాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి.వెంకటేశ్వర్లు తెలిపారు.

## సమస్యలు పరిష్కారించాలని విఆర్‌ఎల నిరవధిక దీక్ష

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



సమస్యలు పరిష్కారించాలని కోరుతూ విఆర్‌ఎ ఐక్య వేదిక పిలుపు మేరకు మెట్‌పల్లి డివిజన్ మండలంలోని మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మూడు మండలాల విఆర్‌ఎలు మెట్‌పల్లి డివిజన్ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు విఆర్‌ఎలు గత కొన్ని రోజుల నుండి నిరవదికంగా దీక్ష చేస్తున్నారు. మంగళవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ న్యాయబద్ధమైన విఆర్‌ఎల సమస్యలను ప్రభుత్వం పరిష్కారించాలని పే స్కేల్ జీవోను వెంటనే విడుదల చేసి వారి ప్రమోషన్లు కల్పించాలని, 55సం.లు నిండిన, పై బడిన వారి కుటుంబాలకు వారసత్వ ఉద్యోగాలు తకల్పించాలని రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డివిజన్ జెఎసి గోరుమంతుల సుధాకర్, నాయకులు పుర్రె వినోద్, రఫీ, గంగాధర్, కైలాష్, రాజేంధర్, రాజగంగారాం, రాజకిషన్, నవీన్, మూడు మండలాల విఆర్‌ఎలు పాల్గొన్నారు.

## అటెండర్ ఉన్న విద్యార్థులు పనిచేయాల్సిందే

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



అటెండర్ ఉన్నప్పటికి విద్యార్థులతో పనిచేయిస్తున్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పాఠశాలలో విద్యార్థులకు తాగేందుకు పాఠశాలలోనే మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేవారు. కాగా వాటర్ ప్లాంట్‌లోనే సాంకేతికంగా సమస్యలు ఏర్పడడంతో తాగేందుకు నీళ్ళు లేక మినరల్ వాటర్ బయటి నుండి తెప్పించుకుంటున్నారు. అయితే పాఠశాలలో ఒక అటెండర్, ఇద్దరు వాచ్‌మేన్‌లు ఉన్నప్పటికి ప్రిన్సిపాల్ విద్యార్థులచే పని చేయిస్తున్నారు. మోడల్ స్కూల్ విద్యార్థులచే పని చేయిస్తున్నారాని, విద్యార్థులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారాని చైల్డ్ వెల్ఫేర్ అందిన ఫిర్యాదుపై ఈనెల 22న మోడల్ స్కూల్‌లో ఆధికారులు విద్యార్థులతో పాటు పలువురిని విచారణ చేశారు. కాగా చైల్డ్ వేల్ఫేర్ ఆధికారులు విచారణ జరిపి వెళ్ళిన మరుసటి రోజే ప్రిన్సిపాల్ ఇలా విద్యార్థులచే పని చేయించడం గమనార్హం. అయితే ఇప్పటికే ప్రిన్సిపాల్‌పై పలు ఆరోపణలు ఉండగా ఆయనపై విచారణ సైతం చేపట్టారు. ఆరోపణలు ఋజువు కావడంతో ప్రిన్సిపాల్ రాజీనామా చేసినట్లు సమాచారం. అయినా తీరుమారని ప్రిన్సిపాల్ ఇలా విద్యార్థులచే పని చేయించడం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ఎమ్మెల్సీ కవితను హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఎమ్మెల్సీ కవితకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో ప్రశ్నించే గొంతు రాబోతుందన్న భయంతో బిజెపి అవినీతి అక్రమాలు ఎండగట్టే దమ్మున నాయకురాలు ఎమ్మెల్సీ కవిత అని తెలిపారు. గత ఎన్నికల్లో అబద్దాలతో ఎన్నికలలో కవితను ఓడగొట్టారాని ఈ సారి మాత్రం ఎన్నికల్లో బిజెపికి డిపాజిట్ గల్లంతు కాబోతుందన్న విషయం తెలుసుకుని ఆయోమయంలో ఏం చేయాలో తెలిక ప్రజాక్షేత్రంలో తేల్చుకునే సత్తా లేక ఢిల్లీ డైరెక్షన్‌లో ఎమ్మెల్సీ కవిత ఇంటిపై బిజెపి కార్యకర్తలు దాడికి రావడం నీచమైన చర్య అని తెలిపారు. అబద్దాల అమిత్‌షా, మోడి ఇద్దరు వచ్చి మోకాళ్ళ మీద నడిచిన నిజామాబాద్‌లో కవిత 5లక్షల మెజారిటితో గెలవడం ఖాయమన్నారు. పోయిన ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి అక్రమ సంబంధంతో, 100 అబద్దాలతో బిజెపి గెలిచి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఈ సారి మాత్రం ప్రజలు కాంగ్రెస్, బిజెపిలకు తగిన బుద్ధి చెబుతారాన్నారు. పార్లమెంట్ సభ్యురాలిగా పార్లమెంట్‌లో బిజెపి అవినీతి చిట్టాను బయటకు తీసే దమ్మున్న నాయకురాలు కల్వకుంట్ల కవతి అని తెలిపారు.

## మెట్‌పల్లి బార్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి బార్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ఫార్చ్యూన్ మెడికల్ హాస్పిటల్ కరీంనగర్, సిగ్మా హాస్పిటల్ జగిత్యాలల ఆధ్వర్యంలో మంగళవారం మెగా ఉచిత వైద్య శిబిరంను మంగళవారం నిర్వహించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి వైద్య శిబిరంలో సుమారు 120మంది న్యాయవాదులకు, వారి కుటుంబ సభ్యులకు ఈసిజి, బిపి, షుగర్ వంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు వేముల రాంబాబు, వెంకటనర్సయ్య, శ్రీనివాస్, రమేష్, శంకర్‌రెడ్డి, మహేష్, శంకర్, వర్మ, వెంకటస్వామి, భూమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ఖతర్ ఫ్రెండ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



బోథ్ మండల కేంద్రానికి చెందిన ఉడుత నర్సయ్య గత నాలుగు నెలల క్రితం మృతి చెందగా అతని భార్య, ముగ్గురు పిల్లలు దీన స్థితిలో ఉండగా సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకున్న పట్టణానికి చెందిన ఖతర్ ఫ్రెండ్స్ సేవా సమితి అధ్యక్షుడు కారం మారుతి స్పందించి మంగళవారం బోథ్ మండల కేంద్రానికి వెళ్ళి నర్సయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందించి మూడు నెలలకు సరిపడే నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా సేవ సమితి అధ్యక్షుడు మారుతి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి తమ వంతు సహకారాన్ని అందించాలనే ఉద్ధేశ్యంతో పట్టణానికి చెందిన ఖతర్ ప్రాంతంలో పని చేస్తున్న స్నేహితుల సహకారంతో ఖతర్ సేవ సమితిని ఏర్పాటు చేసి ఆర్థిక ఇబ్బందుల్లో, ఆపదలో ఉన్న వారికి సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ రాజన్న, కారం కిషోర్, బిట్లుగు కార్తీక్, బొలుమల్ల సుమన్, గంగుల మల్లేష్, కొండ స్వామి, సురేంధర్, నారాయణ, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి, బిజెవైఎం నాయకుల ముందస్తు ఆరెస్ట్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



బిజెపి, బిజెవైఎంల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేయనున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణానికి చెందిన బిజెపి, బిజెవైఎం నాయకులను మెట్‌పల్లి పోలీస్‌లు మంగళవారం ముందస్తు ఆరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా బిజెపి, బిజెవైఎం నాయకులు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ కూతురు, ఎమ్మెల్సీ కవితకు లిక్కర్ కుంభకోణంలో ప్రమేయం ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయని వెంటనే ఎమ్మెల్సీ కవిత తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకులైన బిజెపి, బిజెవైఎం నాయకులను పోలీసులచే ముందస్తు ఆరెస్ట్ చేయించడం అప్రజాస్వామికమని తెలిపారు.

## బిజెపి, బిజెవైఎంల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



లిక్కర్ కుంభకోణంలో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కూతురు, ఎమ్మెల్సీ కవిత ప్రమేయం ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలు లభించడంతో బిజెపి, బిజెవైఎంల దఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని జాతీయ రహదారిపై సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను మంగళవారం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాంబారి ప్రభాకర్, బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి బొడ్ల నరేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రమేష్‌యాదవ్, సీనియర్ నాయకులు గుంటుక సదాశివ్, తోకల సత్యనారాయణ, దేవరాజం, పంపట్టి ఆనంద్, రాజయ్య, కుమార్, సుంకె ఆశోక్, జిల్లా నాయకులు గౌతమ్, యమ వినోద్, శివ, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## కుల హత్యను ఖండిస్తూ ఎమ్మార్పిఎస్ నిరసన

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

రాజస్థాన్‌లో ఇటీవల కులహత్యకు గురైన ఇంద్రకుమార్ మెగ్వాల్ ఘటనను ఖండిస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మంగకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పట్టణంలో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ఎమ్మార్పిఎస్ నియోజకవర్గ నాయకుడు కాశత్తుల లక్ష్మిరాజం మాదిగ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75సం.లు గడిచిన దళిత జీవితాల్లో ఇంకా అంటరా నితనం పోలేదన్నారు. కుండలోని నీటిని తాగినందుకు దళిత విద్యార్థినికి పాఠశాల ఉపాధ్యాయుడు కులం పేరుతో చావ బాది ఆ విద్యార్థి మృతికి కారణమయ్యాడాని తెలిపారు. ఎమ్మార్పిఎస్ నాయకులు, పాల్గొన్నారు.

## ఇద్దరికి సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల మంజూరు

### - లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని లక్కారం గ్రామానికి చెందిన చెత్ర శ్రీకి 11వేల రూపాయల, కూరాకుల కొమురయ్యకు 14వేల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరు అయ్యాయి. వీరు ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా చెక్కులు మంజూరు అయ్యాయి. జడ్పి చైర్మన్ ఆదేశాలతో మాజీ ఎంపీపీ, రైతు బంధు సమితి అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి వీరికి మంగళవారం చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగ తిరుపతి రెడ్డి, ఎంపిటిసి ఒద్ది తిరుమల తిరుపతి, వార్డు సభ్యులు చల్లూరి రాజ్‌కుమార్, కాసిపేట మధునయ్య, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మాదాసి రమేష్, గ్రామ రైతు కన్వీనర్ బర్ల కొమురయ్య, టిఆర్ఎస్ నాయకులు కాసు సది, లింగస్వామి, ఓదెలు తదితరులున్నారు.

## మల్లాపూర్‌లో డ్రై డే నిర్వాహణ

గంగాధర,ప్రభాతవార్త..

గంగాధర మండలం మల్లాపూర్ గ్రామంలో మంగళవారం డ్రైడే నిర్వహించినట్లు గ్రామ సర్పంచ్ ఆకుల శంకర్ తెలిపారు. గ్రామంలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచారు. ఇంటి వద్ద నిలువ ఉంచిన పాత టైర్లలో నీటిని తొలగించారు. మలేరియా,డెంగ్యూ లాంటి రోగాలు రాకుండా ఉండాలంటే నీటిని నిలువ ఉండకుండా చూడాలని అన్నారు. ఈకార్యక్రమంలో హెల త్ సెక్రటరీ ప్రశాంతి,ఎఎన్ఎం శ్రీలత,ఆశావర్కర్లు శారదా,రేఖ,తదితరులు ఉన్నారు.

## రంగారావుపల్లి వరుదకాలువ బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని శవం

*గంగాధర,ప్రభాతవార్త.*

గంగాధర మండలం రంగారావుపల్లి వరదుకాలువ బ్రిడ్జి వద్ద మంగళవారం గుర్తు తెలియని శవం లభ్యం అయినట్లు గంగాధర ఎస్సై రాజు తెలిపారు. ఆయన కథనం ప్రకారం గ్రామానికి చెందిన ప్రజలు వివిధ పనులపై వరుదకాలువ గుండా వెళ్తున్న సమయంలో అటువైపు వెళ్తుండగా కాలువబ్రిడ్జి వద్ద నీటిలో శవం కనిపించినట్లు తెలిపారు. దాదాపు 35 నుండి 40సంవత్సరాల వయస్సు ఉన్నట్లు తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని బయటికి తీయగా క్రుళ్ళిపోయి ఉన్నట్లు గుర్తించారు. ఏ ప్రాంతంలోనైనా మిస్సింగ్ కేసు నమోదు అయిఉన్నట్లయితే వెంటనే గంగాధర పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్సై తెలిపారు.

## జాతీయ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటి కార్యదర్శిగా గంగ మల్లేశం

*పెగడపల్లి - ప్రభాతవార్త :*



జాతీయ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటి కార్యదర్శిగా జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నందగిరి గ్రామానికి చెందిన పెగడపల్లి మండల పద్మశాల సంఘం అధ్యక్షులు, నందగిరి సింగల్‌విండో మాజీ వైస్ చైర్మన్ గాజుల గంగ మల్లేశంను నియమిస్తున్నట్లు జాతీయ చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు రాపోలు వీరమోహన్ ఉత్తర్యులు జారీ చేశారు. ఈ సందర్భంగా గాజుల గంగ మల్లేశం మాట్లాడుతూ జాతీయ చేనేత ఐక్య వేదిక ద్వారా కార్మికుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకం ఉంచి పదవిలో నియమించిన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మూగ అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం

*పెగడపల్లి - ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామానికి చెందిన నిరుపేద అయిన పచ్చిమట్ల రాములు కూతురు మూగ అమ్మాయికి పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి రాజమణి దంపతులు రూ. 5116, నంచర్ల గౌడ సంఘం అధ్యక్షులు బాలసాని తిరుపతి రూ. 1016, నాయకులు కొయ్యాడ పర్షరాం, బుర్ర రాములు గౌడ్ రూ.1016 ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. మూగ అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం అందించిన దాతలను గ్రామస్తులు అభినంధించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చాట్ల విజయ భాస్కర్, వార్డు సభ్యులు పచ్చిమట్ల తిరుమల శ్రీనివాస్, నాయకులు రంగు ప్రభాకర్ గౌడ్, బుర్ర రమేష్ గౌడ్, బీసవేని వెంకటేశం, బుర్ర సత్యం, పచ్చిమట్ల మహేష్, జగన్, రాజు, ప్రవీణ్, సాహిత్, నారయణ, పొన్నం శంకరయ్య, దాసరి అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిఆర్ఎస్ నాయకులు రమణారావు జన్మదిన వేడుకలు

*పెగడపల్లి - ప్రభాతవార్త :*



మండల కేంద్రంలో మంగళవారం టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పెగడపల్లి సింగల్ విండో చైర్మన్ వోరు గంటి రమణారావు జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కూడలిలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రమణారావు పేదల ప్రజల కష్టాలలో పాలు పంచుకొని ధైర్యాన్ని ఇచ్చే వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నంచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మంత్రి వేణుగోపాల్, నాయకులు గోలి సురేంధర్ రెడ్డి, లోక మల్లారెడ్డి, బండి వెంకన్న, సాయిని రవి, సోల్లేటి సంతోష్, నాగుల రాజశేకర్ గౌడ్, కాశెట్టి విరేశం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించడమే హిందుత్వం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*





ప్రశ్నించడమే హిందుత్వం అని మద్యప్రదేశ్ బిజేపి ఇంచార్జి మురళీధర్‌రావు అన్నారు. మంగళవారం 15 డిజిటల్ హిందుత్వ కంక్లేవ్ లహోరి గ్రాండ్ లో కార్యక్రమానికి ముఖ్యతిదులు మద్యప్రదేశ్ ఇంచార్జి మురళిధర్ రావు, శ్రీదాదు జీ మహారాజ్,పూనమ్ కౌర్, శ్రీరాం జెవిసి,గిరిశ్ దార్‌మాణి హజరయ్యరు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందుత్వంలో ప్రశ్నించడం అని అన్నారు. హిందువులుగా ఎవరు ఎవరిని పూజించిన ఎవరు ఎమి అన్నారు. కేవలం మత మార్పిడం జరుగుంతున్నపుడు మాత్రం ప్రశ్నించాలని అన్నారు. పంజాబ్‌లో మతమార్పిడి ఎక్కువగా జరుగుతుందని అన్నారు. సిరిసిల్ల నేత కార్మికులకు ఎద్దైన సహాయం చేయలని పూనం కౌర్ అన్నారు. ప్రసిద్ది వద్ద నేత కార్మికులు ఉంటారిని అన్నారు. కంచిలో, సిరిసిల్లలో కార్మికులు ఎక్కువగా ఉంటారని అన్నారు. డిజిటల్ హిందు కన్‌క్లేవ్‌లో సైనికుల్ల పనిచేయాలని అన్నారు. దేశాన్ని సైనికులు కాపాడు తున్నారు. హిందుత్వన్ని కాపాడుకోవడం కోరకు పని చేయాలని అన్నారు. సామాజిక మద్య మాలలో ప్రజలందరు ఎక్కువగా సమయం కేటాయించడం జరుగు తందని అందు కోరకు డిజిటల్ హిందుత్వ కంక్లేన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 15 కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి రైతు మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణకర్‌రావు, మాజి జడ్పి చైర్‌పర్సన్ తుల ఉమ, ఒదేలు, మల్లేశం, శంకర్, మాజి మున్సిపల్ చైర్‌పర్సన్ అడేపు రవీందర్, వెంకటశ్వర్ రెడ్డి, శీలం రాజు, నాయకులు పాల్గొన్నారు.

## వీలిన గ్రామలను సిరిసిల్ల అర్బన్ మండలం ఏర్పాటు చేయాలి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*



సిరసిల్ల మున్సిపల్ పరిధిలోని వీలిన గ్రామలను సిరిసిల్ల అర్బన్ మండలంగా ఏర్పాటు చేయాలని విలీన గ్రామల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ప్రెస్ క్లబ్‌లో విలిన గ్రామాల ఐక్యవేదిక నాయకులు నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ విలీన గ్రామాల్లో అబివృద్ధి పూర్తిగా కుంటిపడుతుందని అన్నారు. గ్రామలలో చెత్త చెదారం పేరుకోపోతుందని అన్నారు. ఉపాధి హామి పథకం ద్వారా సామాన్య ప్రజల జీవనం సాగించేవారని ప్రస్తుతం వ్యవసాయ కూలీ పని మాత్రమే జీవనాదారం అయిందన్నారు. పనులు లేకపోవడంతో అర్ధిక ఇబ్బందులు గురిఅవుతున్నారని అన్నారు. విలీన గ్రామలలో సమస్యలు పరిష్కరానికి మున్సిపల్ అధికారులు, సిబ్బంది అందుబాటులో లేకపోవడం జరుగుతుందని అన్నారు. వెంటనే వీలిన గ్రామలను అర్బన్ మండలం ప్రకటించాలని లేకుంటే ఐక్యవేదిక అద్వర్యంలో పెద్ద ఎత్తున్న అందోళనలు నిర్వహించడం జరుతుందని అన్నారు. ఈ సమావేశంలో 10వారునడ కౌన్సిలర్ బోల్గం నాగరాజు, చెన్నమనెని కమాలకర్‌రావు, లింగంపల్లి మధుకర్, సింగిల్ విండోడైరెక్టర్ బాలరాజు, మంగ కిరణ్, ప్రశాంత్, శ్రీనివాస్, నర్సయ్య, వెంకటేశం, పర్శురాములు, మల్లేశం, వేణుగోపాల్, శ్యామ్, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సి కవిత ఇంటిపై దాడి సోచనీయం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*



బిజేపి నాయకులు ఎమ్మెల్సి ఇంటిపై దాడి చేయడం సోచనీయం అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం బిజేపి అధికారంలో లేని రాష్ట్రలపై ప్రభుత్వలపై దాడులు చేయడం జరుగుతుందని అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా కేంద్ర అమిత్‌షా మాట్లాడిన విధంగానే దాడులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రజలు బిజేపి తగిన బుద్ది చెప్తాతరని అన్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రగతిని ఓర్వలేకనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో అలజడి పెడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళల అందరిని ఉద్యమంలో ఎకం చేసిన నాయకురాలుపై నిరాదరణమైన అరోపణలు చేసి దాడులు చేయడం సోచనియం అన్నారు. ప్రశాంతగా ఉన్న రాష్ట్రంలో హింసను ప్రేరెపించడం, అల్లకల్లోం సృష్టిచడం బిజేపి ప్రభుత్వం ప్రొత్సహిస్తుందని అన్నారు. ఈ లాంటి చర్యలకు మళ్ళి పునరవృతం అయితే ప్రజలే బుద్ధి చేపడం జరుగుతుందని అన్నారు. తెలంగాణలో బిజేపికి చోటు ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, పట్టణ అద్యక్షుడు జిందం చక్రపాణి, జిల్ల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గడ్డ నర్సయ్య, నాయకులు బోల్లి రాంమెహన్, కొమిరే సంజివ్, సత్తర్ పాల్గొన్నారు.

## పేస్కేల్ జాతరతో నిరసన వ్యక్తం చేసిన వీఆర్‌ఏలు

*ప్రభాతవార్త, ఇల్లందకుంట :*



రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్‌ఏ జేఏసి పిలుపు మేరకు వీఆర్‌ఏలు చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా 30వ రోజు కరీంనగర్ జిల్లా కేంద్రంలో గీతాభవన్ చౌరస్తా నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పేస్కేల్ జీవో జాతరను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల వీఆర్‌ఏ జేఏసి చైర్మన్ భైరుమల్ల తిరుపతితో పాటు మండల వీఆర్‌ఏలు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వీఆర్‌ఏ జేఏసి కోచైర్మన్ పంజాల జనార్ధన్ మాట్లాడుతూ గత 30 రోజులుగా వీఆర్‌ఏలు సమ్మె చేస్తున్నప్పటికి ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేనందున సమ్మె ఉధృతంలో భాగంగా జిల్లా కేంద్రంలో పేస్కేల్ జాతర ద్వారా ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వీఆర్‌ఏల సమస్యలపై స్పందించి గతంలో ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీలైన పేస్కేల్ జీవో, అర్హత కలిగిన వీఆర్‌ఏలకు పదోన్నతులు, వీఆర్‌ఏల వారసులకు కారుణ్య నియామకాలు తదితర అంశాలపై వెంటనే ఉత్తర్వులను జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేనపక్షంలో ఇట్టి సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు భైరుమల్ల సంపత్, ముద్రబోయిన రవికుమార్, కోశాధికారులు దర్గుల మధుకర్, కోడం పోచమ్మ, సమన్వయకర్తలు భోగం విష్ణువర్ధన్, చదువు విక్రమ్‌రెడ్డి, కనుమల్ల మల్లయ్య, ధార కౌసల్య, ఎమ్‌డి సర్వర్, మాదాసు రమ, గూడెపు కవిత, నేరెళ్ళ అనూష, పర్లపల్లి కనుకయ్య, గుత్తికొండ లింగయ్య, మైలగాని సారయ్య, గుత్తికొండ సంపత్, మీనుగు సదానందం, చింత కొమురయ్య, కర్నె రమేష్, చర్లపల్లి కవిత, పెనుకుల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## సంగెం వాసి దోహాఖతార్ లో మృతి

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*

మండలంలోని సంగెం గ్రామానికి చెందిన బోయినిపెల్లి భూమయ్య (39) అనే వ్యక్తి దోహాఖతార్ లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులు వివరాల ప్రకారం గత 4 సంవత్సరాల క్రితం అజాద్ విసాపై ఉపాధి నిమిత్తం దోహాఖతార్ వెళ్ళాడు. కాగా 3రోజుల క్రితం భూమయ్య చెందినట్లు అతని స్నేహి తులు తెలిపారు, అయనకు భార్య, లక్ష్మి కుమారుడు, కూతరు ఉన్నారు.



# పేద ప్రజల బాగు కోసమే తెలంగాణ ప్రభుత్వం

## అన్ని వర్గాల వారికి అనుకూలమైన సంక్షేమ పథకాలు

## జీపీ బిల్డింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్

చిగురుమామిడి, ప్రభాతవార్త

31లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం పూర్తి అయిన చిగురుమామిడి గ్రామపంచాయితీ నూతన కార్యాలయ భవనాన్ని మంగళవారం రోజున ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్, కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదప్రజల కోసం తెలంగాణ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తున్నదని, అన్ని వర్గాల వారికి అనుకూలమైన సంక్షేమ పథకాలు అందించే దేశవ్యాప్తంగా ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని గర్వంగా చెప్పుకోవచ్చున్నారు. ఇక ఇప్పటికే చిగురుమామిడి మండల వ్యాప్తంగా కోట్ల రూపాయల నిధుల మంజూరుతో నూతన రోడ్ల నిర్మాణానికి రంగం సిద్ధమైందన్నారు. ఉల్లంపల్లి, ముదిమాణిక్యం గ్రామాలకు పెండింగ్‌లో ఉన్న రోడ్లను కూడా అతి తొందరలోనే పూర్తి చేయుటకు కృషి చేస్తున్నామన్నారు. మిడ్‌మానేర్ కాలువ



ద్వారా రైతులు ఆనందంగా ఉన్నారని, గతంలో వచ్చిన వరి ధాన్య దిగుబడికి ప్రస్తుతం దాదాపు పది రేట్లు రెట్టింపు అయిందని హర్షం వ్యక్తం చేశారు. కార్యాలయ భవన నిర్మాణం తొందరగా పూర్తి చేయించిన సర్పంచ్, పాలకవర్గాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ప్రారంభోత్సవ కార్యాక్రమానికి ఉపసర్పంచ్ ముక్కెర పద్మ-సదానందం గైర్హాజర్‌పై పలువురు ఆరాతీశారు. 13మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 13 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ప్రభుత్వం కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ విషయంలో ఎప్పుడు కూడా కాలయాపన చేయలేదని, తెలంగాణ ఆవిర్భావం నుండి కొనసాగుతున్న పథకం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, వార్డు సభ్యులు, ఎంపిడీఓ ఎం నర్సయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, పీఆర్ ఏఈ రవికుమార్, నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, సాంబారి కొమురయ్య, చిటుమల్ల శ్రీనివాస్, రామోజు కృష్ణమాచారి, మామిడి అంజయ్య, బెజ్జంకి రాంబాబు, అంజయ్య, అందె సుజాత, ఆకవరం భవాని,



గూడెం లక్ష్మి, పంచాయితీ కార్యదర్శి వెంకటరమణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, ఉపసర్పంచ్‌లు, తెరాస పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట వరంగా సీఎం సహాయనిధి

## -టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సతీష్‌గౌడ్

## -కొలనూర్‌లో చెక్కుల అందజేత

కోనరావుపేట,ప్రభాతవార్త



పేదలకు మెరుగైనా వైద్య సేవలందించేందుకు వారికి సీఎం సహాయనిధి వరంగా మారిందనీ టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సతీష్‌గౌడ్ అన్నారు.మంగళవారం కోనరావుపేట మండలం కొలనూర్‌లో సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నా బాధితులకు మెరుగైనా వైద్య సేవలందించేందుకు సీఎం సహాయనిధి ఎంతో దోహద పడుతుందని అన్నారు. కొలనూర్ గ్రామానికి చెందిన మెరుగు బుచ్చిరాములకు రూ.20 వేలు, వీరవేణి పర్శరాములుకు రూఊ. 12 వేలు,గోరింటాల జ్యోతికి రూ.16 వేలు సీఎం సహాయనిధి చెక్కులను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ చెక్కులను మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే రమేష్‌బాబు, జడ్పీ అధ్యక్షురాలు న్యాలకొండ అరుణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మల యమనా, గ్రామ శాఖ అధ్యక్షుడు మహేష్‌యాదవ్,నాయకులు నర్సయ్య,దేవయ్య, మహేష్, ముత్తయ్య, పవన్,దేవయ్య, రమేష్,రాములు,తిరుపతి,రాములు ఉన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం

ఓదెల, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన బొల్లవిని అశోక్‌కు సిఎం సహాయనిధి నుండి 16,000 రూపాయల చెక్కును జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం పాల్గొని మాట్లాడుతూ... ఆర్థికమంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో 16వేల రూపాయల చెక్కును ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. జమ్మికుంట మండలానికి చెందిన కొంతమంది సిఎం సహాయనిధి కి ధరఖాస్తు చేసుకున్నారని వాటిని కూడా ఆర్థిక శాఖ మంత్రి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి సహకారంతో మండలానికి చెందిన చెక్కులను త్వరలో వస్తాయని చెప్పడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని వారు కొనియాడారు. ఈ సందర్భంగా అశోక్ సిఎం కేసీఆర్, మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచనపల్లి సర్పంచ్ బొజ్జ కల్పనా తిరుపతి రెడ్డి, ఎంపిటిసి రాజారావు, టిఆర్ఎస్ నాయకులు మైస మహేందర్, కృష్ణ, క్రాంతి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# గాయపడ్డ గౌడన్నకు తాడి కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు మాచర్ల శంకర్ గౌడ్ గత నెల 14న తాటిచెట్టు పై నుండి ప్రమాదానికి గురైతే అతనికి హస్పటల్ ఖర్చు నిమిత్తం 15వేల రూపాయలు మంజూరు అయ్యాయి. గీత కార్మికుడు చెట్టు పై నుండి పడిన వెంటనే సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం ఓదెల మండల అధ్యక్షులు నల్లగోని వెంకటేష్ గౌడ్ మోకు దెబ్బ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్‌కు సమాచారం అందించగా వెంటనే స్పందించి బిసి సంక్షేమ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అధికారులు వెంటనే స్పందించి బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి అండ్ తాడి కార్పొరేషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం ఐఏఎస్ ప్రభుత్వం నుండి 15వేల రూపాయల చెక్కును హస్పటల్ ఖర్చు నిమిత్తం మంజూరు చేశారు. ఓదెల హస్పటల్ వెల్ఫేర్ అధికారి రమేష్, స్థానిక పొత్కపల్లి గౌడ సంఘం సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్, ఓదెల మండల అధ్యక్షులు నల్లగోని వెంకటేష్ గౌడ్‌తో కలిసి చెక్కును బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు మాచర్ల శంకర్ గౌడ్ ప్రభుత్వ సహాయానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# మల్కపేటలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు.మంగళవారం గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను పోలీస్‌లు అక్రమంగా అరెస్టుకు నిరసనగా బీజేపీ శ్రేణులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నియంత పాలన సాగిస్తున్నారని, ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకవెళ్లుతున్న బీజేపీ నాయకుల పై అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమన్నారు. ఈ లాంటి సంఘటనలకు బయపడే ప్రసక్తి లేదన్నారు. కేసీఆర్ పాలన పై ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడిందనీ, ప్రజలంతా బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రామచంద్రం,ఎంపీటీసీ ప్రవీణ్, ప్రధాన కార్యదర్శులు బొల్లారం తిరుపతి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వెలిశాల రవి,నాయకులు శ్రీనివాస్, జలందర్, గోపు పర్శరాములు,ఆకుల నాగరాజు, దుర్గం తిరుపతిలు ఉన్నారు.

# కొనసాగిన పునఃప్రతిష్టాపనోత్సవాలు

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:



నగరంలోని కోతిరాంపూర్ పోచమ్మ దేవాలయ పున: ప్రతిష్టాపనోత్సవాలు మంగళవారం వైభవంగా కొనసాగాయి. ఉదయం హవనములు, చండీ హోమం, మధుర పధార్థ అదివాసము, 56 చప్పన్ బోగ్, సాయంత్రం వివిధ అదివాసములు జరిగాయి. కార్యక్రమంలో ఈవో ఎండవెల్లి మారుతి, వ్యవస్థాపక వంశీయ ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు. కాగా బుధవారం యంత్ర, విగ్రహ ప్రాణ ప్రతిష్టలతో ఉత్సవాలు ముగియనున్నాయి.

# సీడ్ డబ్బుల కోసం పురుగుల మందు తాగి మృతి చెందిన రైతు

ఓదెల, ప్రభాత వార్త:

పెద్దపల్లి ఓదెల మండలం పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధీలోని గుంపుల గ్రామానికి చెందిన మేకల సారయ్య (50) తనకున్న రెండు ఎకరాల పొలంలో బయో సీడ్ వడ్లు తీసుకెళ్ళి దాదాపు మూడు నెలలు కావస్తున్న ఆర్గనైజర్ డబ్బులు ఇవ్వకపోవడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పొత్కపల్లి ఎస్ఐ శీలం లక్ష్మణ్ సంఘటన స్థలాన్ని పరిశీలించాడు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.... భార్య మేకల లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తమకున్న రెండు ఎకరాల్లో బయో సీడ్ వేసామని, సీడ్ వడ్లు తీసుకెళ్ళి దాదాపు నాలుగు నెలలు కావస్తున్న ఇప్పటి వరకు తమకు వచ్చే లక్ష రూపాయలు ఎప్పుడు అడిగిన ఏదో ఒక సాకుతో తప్పించుకుంటున్నారని ఈరోజు వారిని గట్టిగా నిలదీసి అడగడంతో నీకు రావాల్సిన డబ్బులు ఇవ్వమని, ఏం చేసుకుంటావో చేసుకో, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో, నీకు డబ్బులు ఎక్కడివి, కంపెనీ కాడికి పోయి అడగమని సంబంధిత ఆర్గనైజర్ మహేష్,



మొగిళి ఇద్దరు కలిసి తమ భర్తను అవహేలనగా చేసి దూషించారని, అతను మనస్థాపానికి గురై పురుగుల మందు సేవించి మృతి చెందాడని ఆమె ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొందని తెలిపారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్గనైజర్ మొగిళి, సబ్ ఆర్గనైజర్ మహేశ్వర పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అదేవిధంగా శవాన్ని పోస్టుమార్టం పంపియడం జరిగిందని ఎస్ఐ శీలం లక్ష్మణ్ తెలిపారు.

# పోటాపోటీగా టిఆర్ఎస్, బిజెపి నిరసనలు

**- దిష్టిబొమ్మల దహనాలు - నిరసనలతో హోరెత్తిన కరీంనగర్ జిల్లా**

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా టిఆర్ఎస్, బిజెపి శ్రేణులు పోటాపోటీగా నిరసనలతో హోరెత్తించారు. ఎమ్మెల్సీ కవిత ఇంటిపై జరిగిన దాడిని ఖండిస్తూ గులాబీ శ్రేణులు ప్రజాసంగ్రామ యాత్రను అడ్డుకుని బండి సంజయ్‌ను అరెస్ట్ చేసినందుకు నిరసనగా బిజెపి శ్రేణులు.. నిరసనలు, ఆందోళలనలు, దిష్టిబొమ్మల దహనాలు చేపట్టడంతో రెండు పార్టీల మధ్య పొలిటికల్ వార్ నెలకొంది.

**బిజెపిపై తిరుగుపాటు తప్పదు : టిఆర్ఎస్**

హింసను పోషించి దాడులు చేస్తూ ఆస్తులు నష్టం చేయడం బిజెపీ ఎజెండాలని కరీంనగర్ మేయర్ వై.సునీల్‌రావు అన్నారు. కవిత ఇంటిపై బిజెపి శ్రేణులు దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలకు పాల్పడితే బిజెపిపై తిరుగుపాటు తప్పదని హెచ్చరించారు. మంగళవారం కరీంనగర్‌లో ఎమ్మెల్సీ కవిత ఇంటిపై దాడికి నిరసనగా స్థానిక మేయర్ ఆద్వర్యంలో తెలంగాణ చౌక్‌లో నిరసన వ్యక్తం చేశారు. బిజెపి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సంధర్బంగా సునీల్‌రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో దాడులకు అవకాశం లేదని, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు మాత్రమే ఉందన్నారు. ఇండ్లపై దాడి చేసే,హింసను పెంచే సంస్కృతి కేవలం బిజెపికే ఉందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చేపడుతున్న అభివృద్దిని ఓర్వలేకనే బిజెపి రూపంలో ప్రజల్లోకి వచ్చి చిచ్చు రేపుతున్నారని ఆరోపించారు. బిజెపి చేసే ప్రతి దుర్మార్గాలను ఖండిస్తామని స్పష్టం చేశారు. కవితక్క ఇంటిపై దాడి చేయడం పిరికిపంద చర్య అన్నారు. బలంగా ఉన్న పార్టీ ప్రభుత్వాలను టార్గెట్ చేసి అణగదొక్కే చర్యలకు పాల్పడడం బిజెపి సంస్కృతి అన్నారు. రాష్ట్రాలను పాలిస్తున్న ప్రజాప్రతినిధులపై దొంగ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం బిజెపికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. టిఆర్ఎస్‌కు పోరాటం కొత్త కాదన్నారు. టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల మద్దతుతో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో టిఆర్ఎస్ కార్పొరేటర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.



**ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న టిఆర్ఎస్ : బిజెపి**

శాంతియుతంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ చేపట్టిన ప్రజాసంగ్రామయాత్ర , ధర్మదీక్షను భగ్నం చేస్తూ బిజెపి కార్యకర్తలను తీవ్రంగా కొట్టడాన్ని నిరసిస్తూ కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ఆద్వర్యంలో జ్యోతినగర్ వివేకానంద చౌరస్తాలో ముఖ్యమంత్రి కెసిఆర్, ఎమ్మెల్సీ కవిత దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సంధర్బంగా బిజెపి శ్రేణులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ కనుసన్నల్లో టిఆర్ఎస్ అరాచక శక్తులు ప్రజాసంగ్రామ యాత్రకు అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులు చోద్యం చూస్తున్నారని, ప్రభుత్వానికే అండగా నిలిచి ప్రజాసంగ్రామ యాత్రను నిలుపుదల చేసి బండి సంజయ్‌కుమార్‌ను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు , జోన్ అధ్యక్షులు, కార్పొరేటర్లు నరహరి లక్ష్మారెడ్డి, నాగసముద్రం ప్రవీణ్, అవదుర్తి శ్రీనివాస్, చొప్పరి జయశ్రీ, పెద్దపల్లి జితేందర్, కచ్చురవి, కొలగాని శ్రీనివాస్, బల్వీందర్ సింగ్, వెంకటస్వామి, సోమిడివేణు, సిద్ది సంపత్, మొండయ్య, ప్రసన్నరెడ్డి, రమేశ్, జగన్, చైతన్య, సుధాకర్, సత్యనారాయణ, సాయి, కృష్ణ, రమేష్, హరీష్ తదితరులున్నారు.





# కెసిఆర్ కుటుంబంపై కక్ష కట్టారు

**- తెలంగాణలో అభివృద్దిని చూసి ఓర్వలేకనే లిక్కర్ కేసులో నిందలు**

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ కుటుంబంపై కక్ష కట్టి, తెలంగాణలో అభివృద్దిని చూసి ఓర్వలేకనే లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితను ఇరికించాలని చూస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత ఇంటిపై బిజెపి కార్యకర్తలు దాడి చేయడాన్ని ఖండిస్తూ జగిత్యాల జిల్లాలోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్‌తో కలిసి మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం వైపు చూసేల తెలంగాణ అభివృద్ది ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్నారని,ముఖ్యమంత్రిని బ్లాక్ మెయిల్‌లో భాగంగా ఎమ్మెల్సీ కవితను లిక్కర్ మాఫియాలో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని,కవిత ఎలాంటి విచారణకైన సిద్దమే అని ప్రకటించారు.రాజకీయాల్లో విమర్శలు,ప్రతి విమర్శలు ఉంటాయని అవి రాజ్యాంగ బద్దంగా ఉండాలని అన్నారు.శాంతి భద్రత విచ్చిన్నం చేసే కుట్ర,ప్రయత్నం రాష్ట్రంలో జరుగుతుందన్నారు.చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని రాజ్యాంగ విరుద్దంగా బిజెపి నాయకులు దాడులు జరపడం ప్రజాస్వామ్య వ్యతిరేకం అన్నారు.కాంగ్రెస్,బిజెపి నాయకులు కొన్ని కుట్రలు పన్ని ఎంపీ ఎన్నికల్లో కవిత ఓటమికి కారణమయ్యారని అదంతా ప్రజలకు తెలుసన్నారు.ఇలాంటి భౌతిక దాడులు చేయడం,అసత్య నిరాధార ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ మండల పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,బాల ముకుందం,మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాయిద్,ఎఎంసి చైర్మన్ రాధ రవీంధర్‌రెడ్డి,పాక్స్ చైర మ్రన్ మహిపాల్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,ఆర్‌టిఏ జిల్లా మెంబర్ సుధాకర్ రావు,కౌన్సిలర్ అనిల్,ఎఫ్‌సిఎస్ చైర్మన్ గుమ్ముల అంజయ్య,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,ఉపాద్యాక్షులు మల్లేష ం,మాజీ కౌన్సిలర్స్ బాలే శంకర్,నాయకులు జుంజర్డి శంకర్,నాగయ్య,మాజీ సర్పంచ్ చిర్ర నరేష్ పాల్గొన్నారు.



# గర్భిణీలు, బాలింతలు పోషకాహార పదార్థాలు తీసుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** గర్భిణీలు, బాలింతలు పోషకాలు కలిగి ఉన్న ఆహార పదార్థాలు తీసుకుంటేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యం అవుతుందని కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. మంగళవారం రోజున చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఐసీడీఎస్, అంగన్‌వాడీ ఆధ్వర్యంలో జరిగిన పోషణ్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గరిమా అగర్వాల్ మాట్లాడుతూ ప్రసవం అయిన తరువాత శిశువుకు తల్లి పాలను తప్పని సరిగా ఇవ్వాలని, డబ్బా పాలను ప్రోత్సహించవద్దని, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు బాలింతలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందించే కోడిగుడ్లు, పాలు, పోషక పదార్థాలు ప్రతి తల్లి తీసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డీపీఓ వీరబుచ్చయ్య, జిల్లా వైద్యాధికారి జువేరియా, డీఆర్డీఓ శ్రీలత, ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, ఐసీడీఎస్ సీడీపీఓ సబితా, ఎంపిడీఓ ఎం నర్సయ్య, ఎంపిఓ శ్రవన్‌కుమార్, సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, ఎంపిటీసీ మెడబోయిన తిరుపతి, ఉపసర్పంచ్ జంగ శ్రీనివాస్‌రెడ్డి, వార్డుసభ్యులు వంతడ్పుల దిలీప్, కంది శంకర్, అంగన్‌వాడీ టీచర్లు శోభ, రాజమణి, ఆయాలు రాజమ్మ, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ అక్రమాలకు ఎమ్మెల్యేనే బాధ్యుడు

**- అర్హులకు అన్యాయం చేయుద్దు**

**- తిమ్మాపూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ ఆందోళన**



**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** తిమ్మాపూర్ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల కేటాయింపులో అక్రమాలకు మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషనే బాధ్యుడని, అర్హులకు న్యాయం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరాచారి డిమాండ్ చేశారు. మండలంలోని ఇళ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూంలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ డబుల్ బెడ్ రూం బాధితులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ రసమయి ఎమ్మెల్యేగా గెలిచి ఆరేళ్లయినా మండలంలో కనీసం డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇవ్వలేని స్థితిలో ఉండడం సిగ్గుచేటన్నారు. మండలంలో 23గ్రామాలున్నా కేవలం 2గ్రామాలను మాత్రమే డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం ఎంపిక చేశారని పేర్కొన్నారు. రామకృష్ణకాలనీలో ఇంకా మోక్షమే లేదన్నారు. తిమ్మాపూర్‌లో నిర్మాణాలు పూర్తయి ఆరేల్లయినా అబ్ధిదారులకు ఇవ్వకపోవడం కేవలం రాజకీయ నాయకులు స్వార్థం కోసమేనని ఆరోపించారు. తిమ్మాపూర్ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల విషయంలో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయకుండా అనర్హులను ఎంపిక చేయడంపై మరోసారి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమం ముగిసిన తర్వాత తహసీల్దార్ కనకయ్యను కలిసి అర్హులకే డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించాలని కోరారు. ఆదోళనలో బీజేపీ ఈసీ సభ్యులు తమ్మిశెట్టి మల్లయ్య, బూట్ల శ్రీనివాస్, మావురపు సంపత్, మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టెముక్కుల తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు పబ్బ తిరుపతి, తమ్మవేణి రాజుయాదవ్, ఒడ్నాల రవీందర్‌యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, అధికార ప్రతినిధి తాళ్లపల్లి రాజుగౌడ్, దళితమోర్చా అధ్యక్షుడు ఎల్కపల్లి స్వామి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కంది రాజేందర్‌రెడ్డి, బీజేవైఎం అధ్యక్షుడు గడ్డం అరుణ్, అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్‌యాదవ్, ఓడీసీ మోర్చా జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్‌గౌడ్, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, చింతల సంపత్‌రెడ్డి, బూర్గు శ్రీనివాస్‌రెడ్డి, కందుకూరి ఈశ్వరాచారి, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి ఎలగందుల సుమలత, వడ్లకొండ శ్రీహరిగౌడ్, ఆవుల వేణుయాదవ్, రేగుల శ్రీనివాస్, బొడ్డు అశోక్, బొడ్డు శ్రీనివాస్, జక్కుల రమేష్, కసాడి సంపత్, దుర్సెట్టి అజయ్, గుండోజు అరవింద్, కిన్నెర ముత్తిలింగం తదితరులు పాల్గొన్నారు. ఎల్ఎండీ ఎస్సై ప్రమోద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏఎస్సై నజిమోద్దీన్, హెడ్ కానిస్టేబుల్ ఉపేందర్ నిరసన కార్యక్రమం ముగిసే వరకు బందోబస్తు నిర్వహించారు.

# కళాశాలల బంద్ విజయవంతం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కార్పోరేట్ కబంధ హస్తాల్లో కూరుకుపోయిన ఇంటర్ విద్యను కాపాడి, విద్యా వ్యాపారానికి పాల్పడుతున్న కార్పోరేట్ కళాశాలలను నియత్రించి, ప్రభుత్వ కళాశాలలో మౌళిక వసతులు కల్పించాలని జిల్లా వ్యాప్తంగా జూనియర్ కళాశాలల బంద్ విజయవంతమయ్యింది. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ కళాశాల బంద్‌లో భాగంగా కళాశాలలన్నీ సంపూర్ణ బంద్ ప్రకటించారు. ఈ సంరద్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బింగి రాహుల్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ వస్తే కార్పోరేట్ కళాశాలలను రాష్ట్రం పొలిమేర వరకు తరమికొడతామని చెప్పి నేడు వాటికి కొమ్ము కాస్తూ విద్యార్థుల ప్రాణాలను కార్పోరేట్ కళాశాలలో బలి తీసుకున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడాన్ని ఏబీవీపీ కేసీఆర్ చేతకానితనానికి నిదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి మాడవేని సునీల్, శ్రావణ్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆకలి ఆరాటం

- వీఆర్ఏల పేస్కేల్ జాతర - బతుకమ్మ,బోనాలతో ర్యాలీ
- నెల రోజులకు చేరిన నిరవధిక సమ్మె - హామీలను అమలు చేయాలని డిమాండ్



**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** శాంతియుతంగా కొనసాగుతున్న వీఆర్ఎల పోరాటం ఉధృతరూపం దాల్చింది.. ప్రభుత్వానికి తమది ఆకలి ఆరాటమంటూ వినూత్న నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. పేస్కేలు, ప్రమోషన్లు, వారసులకు ఉద్యోగాల జీవో విడుదల చేయాలని కోరుతూ వీఆర్ఏలు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె 30 వ రోజుకు చేరుకుంది. ఈ సంధర్భంగా రాష్ట్ర వీఆర్ఏ జేఏసీ పిలుపు మేరకు కరీంనగర్‌లోని తెలంగాణ చౌరస్తాలో పేస్కేల్ జాతర నిర్వహించారు. మహిళా వీఆర్ఏలు బతుకమ్మలు, బోనాలతో.. పోతురాజుల విన్యాసాలు, డప్పుచప్పులతో ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం బతుకమ్మలు ఆడి నిరసన వ్యక్తం చేశారు. రెండేళ్ల క్రితం ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏల పేస్కేలు, ప్రమోషన్లు, వారసులకు ఉద్యోగాలను ప్రకటించినప్పటికీ ఇప్పటికీ జీవోలు విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ఏలలో నూటికి తొంబై శాతం మంది సామాజికంగా ,ఆర్థికంగా, దళిత బలహీన వర్గాలకు చెందిన వారున్నారని వాపోయారు. పెరుగుతున్న నిత్యావసర ధరలతో అత్యల్ప వేతనాలతో వీఆర్ఏల కుటుంబాలు అర్ధాకలితో జీవిస్తున్నామని ఆవేదన చెందారు. అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేస్కేలు జీవో వెంటనే విడుదల చేయాలని, ప్రమోషన్లు ఇవ్వాలని, 55 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, మహిళలకు మెటర్నటి లీవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీఆర్ఏల జేఏసీ జిల్లా చైర్మన్ నలువాల మల్లేశం, డైరెక్ట్ రిక్రూట్ సంఘం జిల్లా అధ్యక్షుడు చెట్టి రవి, జేఏసీ జిల్లా సెక్రటరీ కిన్నెర కొమురయ్య, రాష్ట్ర నాయకులు కంది శిరీషరెడ్డి, కందుకూరి బాపుదేవ్, కన్వీనర్ పూరెల్ల మధు, కో కన్వీనర్ నలువాల సాయికిషోర్, నీర్ల రేవంత్, రొడ్డ రమేశ్, అందె రవీందర్, రాజు, తిరుపతి, వెంకట్‌రెడ్డి, జిల్లా వ్యాప్తంగా వీఆర్ఏలు పాల్గొన్నారు.





## ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్న పోలీసులు



**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ప్రధాన పాత్ర పోషించి భారీ అవినీతికి పాల్పడిందని ఎమ్మెల్సీ కవితపై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఆమెపై చర్యలు తీసుకోవాలని బిజెపి మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నగునూర్ ప్రతిమ ఆసుపత్రి ముందు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు బిజెపి కార్యకర్తలు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి రక్షించవలసిన పోలీసులు శాంతియుతంగా ధర్నా చేస్తు నిరసన చేస్తున్న బిజెపి నాయకులపై లాఠీ చార్జీ, అక్రమ కేసులు బనాయించడం వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తిరుపతి గోపాల్, రామచంద్రన్ దీపక్, శ్రీనివాస్, దేవేందర్, వెంకటేష్, సునీల్, శశి, రాజు, రవి, శ్రీకాంత్, సంతోష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులపై దాడి అప్రజాస్వామికం



**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రలో కొంత మంది టిఆర్ఎస్ నాయకులు వీధి గుండాలుగా మారి బిజెపి నాయకులపై భౌతిక దాడులకు పాల్పడి బిజెపి నాయకులను గాయపరచడం అప్రజాస్వామికం అని కొత్తపల్లి మండల అధ్యక్షులు కడార్ల రతన్ కుమార్ అన్నారు. మంగళవారం వేములవాడ, సిరిసిల్ల రోడ్డుపై చింతకుంట స్టేజ్ వద్ద కేసీఆర్ దిష్టిబొమ్మను కొత్తపల్లి బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో దహనం చేశారు. టిఆర్ఎస్ తాటాకు చప్పుట్లకు భయపడేది లేదని, మరోసారి ఇలాంటి సంఘటనలకు పాల్పడితే రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిట్టవేని రేణు, మెరుగు పరశురాం, వేముల అనిల్ కుమార్, రవి, మల్లేశం, మారం అనిల్, శ్రీనివాస్, ప్రతాప్, బిజెవైఎం మండల అధ్యక్షులు బొల్లవేణి ప్రశాంత్, ఆనంద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో 5ఎస్‌ను పకడ్బందీగా అమలు చేయాలి

- డీఎస్పీ చంద్రశేఖర్



**సిరిసిల్ల క్రైమ్, ప్రభాతవార్త:** పోలీస్ స్టేషన్లలో 5ఎస్‌ను పకడ్బందీగా అమలు చేయాలని సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల 5ఎస్ వర్టికల్ అధికారులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించి ఆయా పోలీస్ స్టేషన్లలో అమలుపరుస్తున్న 5ఎస్ ఇంప్లిమెంటేషన్ అమలు చేయు సందర్భంలో తీసుకోవాల్సిన సూచనల గురించి తెలిపారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్‌తో పాటు పోలీసు కార్యాలయాలను పరిశుభ్రమైన మెరుగైన సేవలందించేందుకు అనువైన వాతావరణం ఉండేందుకు సార్ట్, సెట్ ఇన్ ఆర్డర్, షైన్, స్టాండర్డైజ్, సస్టేన్ అనే 5-ఎస్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు దీన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిసరాల్లో గార్డెన్ ఏరియా, స్టాఫ్ పార్కింగ్, విసిటర్స్ పార్కింగ్, డ్రింకింగ్ వాటర్, అబాండెడ్ వాహనాల ఏరియా, స్టాఫ్ డైనింగ్ ఏరియా, మెన్ రెస్ట్ రూమ్, అధికారుల ఛాంబర్స్ తదితర ప్రదేశాలతో పాటు స్టేషన్‌కు సంబంధించిన రికార్డ్స్, ఫైల్ క్రమబద్ధీకరణ, లేబులింగ్ చేయుటలో 5ఎస్ అమలు తీరు క్రమం తప్పకుండా అమలు చేయాలని తెలిపారు. ప్రతినెలా 5ఎస్ ఇంప్లిమెంటేషన్ అమలు పరిచే అన్ని విభాగాలకు సంబంధించిన ఫోటోస్‌ను అప్లోడ్ చేయాలని సూచించారు. ఆయా పోలీస్ స్టేషనల రైటర్స్‌కు 5ఎస్ ఇంప్లిమెంటేషన్ అమలు పరిచే ఫోటోస్‌ను అప్లోడ్ చేయడంపై ఐటీ సెల్ టీం ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని పోలీస్ స్టేషన్‌ల 5 ఎస్ వర్టికల్ అధికారులు, ఐటీ కోర్ టీం సిబ్బంది పాల్గొన్నారు.

## ఖాళీ బిందెలతో గ్రామ పంచాయితీ ముందు నిరసన తెలిపిన మహిళలు

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండల కేంద్రంలో తాగడానికి నల్ల నీళ్ళు రావడం లేదని మంగళవారం 4,5వ వార్డుల మహిళలు ఖాళీ బిందెలతో గ్రామ పంచాయితీ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... గత మూడు నెలలుగా నల్లాల ద్వారా మిషన్ భగీరథ నీళ్ళు రావడం లేదని సర్పంచ్‌కు, పంచాయితీ కార్యదర్శి, వార్డు సభ్యులకు ఎన్నిసార్లు చెప్పినా ఎవరు పట్టించుకోవడం లేదని ఆందోళన చెందారు. అంతేకాక దీనిపై మిషన్ భగీరథకు సంబంధించిన అధికారులకు ఫోన్ ద్వారా వివరాలు తెలిపిన పట్టించుకునే వారే లేరని ఆందోళన చెందారు. ఇప్పటికైనా సర్పంచ్, కార్యదర్శి, వార్డు సభ్యులు, మిషన్ భగీరథ అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీళ్ళు వచ్చేలా చూడాలని మహిళలు కోరారు.




## బిజెపి,బిజెవైఎం ఆధ్వర్యంలో తెలంగాణ దిష్టి బొమ్మ దగ్ధం

- అరెస్టు చేసిన పోలీసులు



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లాలోని బిజెపి,బిజెవైఎం నాయకులను ముందస్తు అరెస్టు చేయగా వాటికి నిరసనగా బిజెపి,బిజెవైఎం ఆద్వర్యంలో తెలంగాణ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.లిక్కర్ కుంభకోణంలో ఎమ్మెల్సీ కవిత ప్రమేయం ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలు లభి ంచడంతో బిజెపి నాయకులు ఎమ్మెల్సీ కవిత రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా జగిత్యాల పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు.అరెస్టు అయిన వారిలో బిజెపి జిల్లా ప్రదాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ,పట్టణ ఉపాద్యాక్షుడు పవన్ సింగ్,ప్రధాన కార్యదరి ్శ ఆముదరాజు,సిరికొండ రాజన్న,వాణిజ్య సెల్ జిల్లా మల్లారెడ్డి,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రాపర్తి రాజు,బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు కోండ్ర రవితేజ,బిజెవైఎం నాయకులు ఉన్నారు.

## ప్రజల ఆదరణ చూసి ఓర్వలేకనే బండి సంజయ్‌కుమార్ అక్రమ అరెస్టు

- సిఎంకు దమ్ముంటే ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేయాలి
- బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ



**చొప్పదండి ప్రబాతవార్త:** ప్రజా సమస్యలను తెలసుకునేందుకు బిజేపి రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్‌కుమార్ ప్రజా సంగ్రామ యాత్ర చేస్తుంటే మంగళవారం ఉదయం అక్రమ అరెస్టు చేయడం సిగ్గు చేటని పోలీసు అనుమతులతో యాత్ర చేపడుతుంటే ప్రజలు బిజేపి వైపు ఆదరణ పెరుగుతుందనే భయంతో రాష్ట్ర అద్యక్షున్ని అరెస్టు చేయడం భారతీయ జనతాపార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ అన్నారు. డిల్లీలో మద్యంపై అవినీతి ఆరోపణలు ఎదుర్కోంటున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను తక్షణమే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఆలోచించి ప్రజా సమస్యలపైన దృష్టి పెట్టాలని అన్నారు.

## చల్లూరు విద్యార్థులుకు ఆరుగురికి బాసర ట్రిపుల్ ఐటీ సీట్లు

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం చల్లూరు గ్రామంలోని జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆరుగురు బాసరలోని ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు ఎం. చంద్రకళ తెలిపారు. రేకుల అక్షయ 10 జిపిఏ, జంగా శ్రీజ 10 జిపిఏ, మాడ లక్ష్మి 10 జిపిఏ, కొమ్మిడి సుఫలా 9.8 జిపిఏ, వంతడపుల కీర్తన 9.8 జిపిఏ, కొయ్యడ వైష్ణవి 9.8 జిపిఏలకు త్రిబుల్ ఐటిలో సీట్లు లభించినట్లు పేర్కొన్నారు. వీరి ఎంపికపట్ల ప్రధానోపాధ్యాయులు ఎం. చంద్రకళ, ఉపాధ్యాయులు వి. మిరా, జి. శైలజా, నందికొండ విద్యాసాగర్, వి. శ్రీనివాస్, సిహెచ్ శ్రీనివాస్, ఆర్. గంగారం, జి. ఉమ్మారెడ్డి, ఏ. రామకృష్ణ తదితరులు అభినందించారు.

# కేసీఆర్ నగర్ కాలనీలో మౌళిక సదుపాయాలు కల్పించాలని సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలం మండేపల్లి డబుల్ బెడ్‌రూం కేసీఆర్ నగర్ కాలనీలో మౌళిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూశం రమేష్, సిపిఎం తంగళపల్లి మండల కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ ప్రభుత్వం మండేపల్లి శివారులో డబుల్ బెడ్‌రూం ఇండ్లను కట్టి చాలా రోజులు అవుతున్నా కూడా అందులో మౌళిక సదుపాయాలు సరిగా లేవని చాలా రోజులు డబుల్ బెడ్‌రూంలు పంపిణీ చేయకుండా కాలయాపన చేసి చివరకు మౌళిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించకుండానే పట్టాలు పంపిణీ చేసి లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లను అప్పజెప్పి అధికారులు చేతులు దులుపుకున్నారన్నారు. ప్రధానంగా నీటి సౌకర్యం లేకపోవడం వలన మొదటి విడతగా ఆగస్టు 1వ తేదీన 400 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్ల పట్టాలను ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు 100 కుటుంబాలు మాత్రమే రావడం జరిగిందని వచ్చినవారు కూడా నీటి సౌకర్యం, వీధిలైట్లు లేక సరైన పారిశుద్య నిర్వహణ లేక చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని కింది నుండి మూడు అంతస్తు నీళ్లు మోసుకు వెళ్లడానికి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. దీంతో పాటు రాత్రిపూట వీధిలైట్లు లేకపోవడం వలన చిమ్మని చీకటి వలన రాత్రి పూట ప్రజలు బయటకు వెళ్లాలంటే పాములు, తేళ్లులాంటి విష పురుగులతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతికే పరిస్థితి తయారైందన్నారు. డబుల్ బెడ్‌రూంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ పేదలకు సంబంధించిన విషయం కాబట్టి ప్రభుత్వం అధికారులు సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారని అన్నారు. ధర్నా విషం తెలుసుకున్న మండేపల్లి సర్పంచ్ వచ్చి రెండు మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, తర్వాత జాయింట్ కలెక్టర్ వచ్చి డబుల్ బెడ్‌రూం కాలనీ సందర్శించి సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామని చెప్పినట్లు తెలిపారు. కలెక్టర్ చెప్పిన విధంగానే వెంటనే సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నామని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మోర అజయ్, గోవిందుల లక్ష్మణ్, గడ్డం ఎల్లయ్య, మూశం శంకర్, శారద, క్యాతం గణేష్, డబుల్ బెడ్‌రూం ప్రజలు పాల్గొన్నారు.



# నిరసన తెలుపుతున్న బీజేవైయం నాయకుల అరెస్ట్‌ను ఖండిస్తున్నాం

**- ఇప్పుడు ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశాం...భవిష్యత్తులో స్థానిక ఎమ్మెల్యేను అడ్డుకుంటాం - కస్తూరి కార్తీక్‌రెడ్డి**

**- కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల కోసం ప్రభుత్వంతో రోజు కొట్లాడాల్సి రావడం సిగ్గుచేటు- సొల్ల క్రాంతి**

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహ కూడలిలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు కస్తూరి కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపి మీడియాతో మాట్లాడుతూ లిక్కర్ మాఫియా కుంభకోణంలో ఎమ్మెల్సీ కవితపై వచ్చిన ఆరోపణలకు తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో చేసిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బీజేవైయం నాయకులపై పోలీసులతో దాడి చేయించి, వారిని అరెస్టు చేయడాన్ని మండలశాఖ తరపున తీవ్రంగా ఖండిస్తూ అందుకు నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశామన్నారు. రాష్ట్రంలో నాయకులపై దాడులు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో స్థానిక ఎమ్మెల్యేను మండలంలో అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రధాన కార్యదర్శి సొల్ల క్రాంతి మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల కోసం ప్రభుత్వంతో కొట్లాడాల్సి రావడం సిగ్గుచేటన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుతో ప్రజలు కవితను ఓడిస్తే ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిస్తూ ఎమ్మెల్సీని చేయడం మీ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. లిక్కర్ మాఫియాలో తన ప్రమేయం ఉన్నట్లు వచ్చిన ఆరోపణలపై నిరసన తెలిపిన బీజేవైయం నాయకులపై పోలీసులతో దాడి చేయించి అరెస్టులు చేయించడం సరికాదని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెరుగు హన్మంత్‌గౌడ్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎదునూరి గోపి, కరెడ్ల మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు మెంగని మహేందర్‌రెడ్డి, దళిత నాయకులు మీసం శంకర్, బాధ నరేష్, సత్యం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# నృసింహాలయంలో...వైభవంగా సామూహిక కుంకుమార్చన కార్యక్రమం

*ధర్మపురి, ప్రభాతవార్త :*

శ్రావణమాసం సందర్భంగా ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మంగళవారం దేవస్థానం ఆవరణలో 300 మంది మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం వేళలో స్థానిక మహిళలు దేవస్థానానికి చేరుకోగా కుంకుమార్చన కార్యక్రమాన్ని ఎల్‌ఎం ట్రస్టు నిర్వాహకురాలు, మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి కొప్పుల స్నేహలత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మహిళలందరూ ప్రత్యేకంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందే దేవస్థానం ఆవరణలో స్వామివారి ఉత్సవ మూర్తులను వేదికపై ఆసీనం చేసి పూలమాలలతో అలంకరించారు. అర్చకులు, వేద పండితులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు పూజలు నిర్వహిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఎంపీపీ చిట్టిబాబు, వైస్‌ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్, అర్చకులు, సిబ్బంది, దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# రూమ్ టు రీడ్‌పై ర్యాలీ

*చందుర్తి, ప్రభాతవార్త :*

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో రూమ్ టు రీడ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు బోధిస్తున్న విద్య, డ్రాయింగ్, ఇతర నైపుణ్యాలను పరిశీలించారు. బస్టాండ్ ఆవరణలో కూర్చొని విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. రూమ్ టు రీడ్ కార్యక్రమం ద్వారా విద్యార్థులో లపుస్తక పఠనం పెంపొంది మరింత ఉత్తీర్ణత సాధించుటకు అవకాశం ఉంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎడ్ల కిషన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ తిరుపతి, గుడిపేట ప్రధానోపాధ్యాయురాలు కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.




# స్వాతంత్ర్యం వచ్చి ఏళ్ళు గడుస్తున్నా దేశంలో దళితులు స్వేచ్ఛగా నీళ్లు తాగే రోజులు రాలేవు

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో అందుబాటులో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ నాయకులతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించిన దళిత నాయకులు



కొమ్ము బాలయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఏళ్ల గడిచాయని సంబరపడాలో లేక డెబ్బై ఏళ్ల గడుస్తున్నా దేశంలో దళితులకు నీళ్ళు తాగే స్వేచ్ఛ కూడా రాలేదని బాధపడాలో అర్థం కావడం లేదని, రాజస్థాన్ రాష్ట్రంలోని సరస్వతి శిశుమందిర్ స్కూల్‌లో మూడవ తరగతి చదువుతున్న తొమ్మిది సంవత్సరాల దళిత విద్యార్థి ఇంద్రకుమార్ మెగ్వాల్‌ను అందరూ విద్యార్థులు తాగే మంచినీళ్ల కుండలోని నీళ్లు తాగాడనే కారణంతో ఆ స్కూల్ టీచర్ అత్యంత దారుణంగా విద్యార్థిని కొట్టడంతో హాస్పిటల్‌పాలై చివరకు ప్రాణాలు కోల్పోయిన సంఘటనను ఉద్దేశించి అన్నారు. ప్రజలంతా ఈ సంఘటనను ముక్తకంఠంతో ఖండించాలన్నారు. దళిత నాయకులు పెద్దిగారి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడైనా దళితులనే కారణంతో చిన్నచూపుతో దాడులు చేసిన వారికి కఠిన శిక్షలు వేసి అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు దీటి నర్సింలు, మైనారిటీ నాయకులు జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగడ్డలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

*చందుర్తి, ప్రభాతవార్త :*

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో కరీంనగర్ మెడికోవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచి నేతికుంట జలపతి ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జలపతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో కార్పోరేట్ వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. నిరుపేదలకు కార్పోరేట్




వైద్యం అందించడం పట్ల ఆసుపత్రి నిర్వాహకులను అభినందించారు. మెడికవర్ ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో వివిధ రకాల టెస్టులను నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఉత్తర తెలంగాణాలోనే ముగ్గురు గుండె వైద్య నిపుణులను కలిగివుండి ఎల్లవేళలా అన్ని రకాల స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తున్న ఏకైక ఆసుపత్రి మెడికవర్ హాస్పిటల్ అన్నారు. 100 మందికి ఈసీజీ, బీపీ, షుగర్, పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యులు పూజి త, ఆసుపత్రి ఎక్జిక్యూటీవ్ లక్ష్మీరాజం, క్యాంపు కోఆర్డినేటర్ కిరణ్, తిరుపతి, నిఖిల్, వసరయ్య తిరుపతి, శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

*ధర్మపురి, ప్రభాతవార్త :*

ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు, ఎమ్మెల్సీ కవితలు లిక్కర్ కుంభకోణంతో సంబంధం ఉందంటూ ఆరోపిస్తూ ఆమె తమ పదవికి వెంటనే రాజీనామా చేయలని డిమాండ్ చేస్తూ స్థానిక బిజెపి నాయకులు ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ లిక్కర్ కుంభకోణంతో ప్రమేయం ఉందని ఆరోపిస్తూ యువమోర్చా కార్యకర్తల మీద దాడిచేసి అక్రమంగా అరెస్టు చేశారని, ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బిజెపి కార్యకర్తలపై ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల శ్రీనివాస్, పోగుల గుండయ్య, గంగాధర్, సూరజ్, నవీన్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్‌పి పార్టీ ఇంచార్జీ దాసరి ఉష వారి కార్యకర్తలపై జిల్లా కలెక్టర్‌కు, ఏసిపికి ఫిర్యాదు

**ఓదెల, (ప్రభాత వార్త):**

ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో పెద్దపల్లి బిఎస్‌పి పార్టీ ఇంచార్జీ దాసరి ఉష, వారి పార్టీ కార్యకర్తలపై ఆసరా పింఛన్లు ఇప్పిస్తామని చెప్పి ప్రజలను అమాయకులను చేసి వికలాంగుల వృద్ధుల వితంతువుల వద్ద నుండి ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, పాస్ బుక్ ఫోటోస్, ఫోన్ నెంబర్ సేకరించారు. ఒకరి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించవద్దని సైబర్ క్రైమ్ పోలీసులు నిరంతరం చెపుతున్నారు. కానీ దాసరి ఉష కార్యకర్తలు ఇలాంటి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించడం సరైనది కాదని ప్రజల బ్యాంకు ఖాతాలకు భద్రత ముప్పు ఉందని మేము భావిస్తున్నాం, రాబోయే రోజుల్లో వారి ఖాతాలకు ఎలాంటి ప్రమాదం జరిగిన దాసరి ఉష పూర్తి బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్, డిసిపికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో హరిపురం సర్పంచ్ గుండేటి మధు యాదవ్, వార్డు సభ్యులు మారబోయిన సాయిలు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముప్పు రాకేష్, టిఆర్ఎస్ పార్టీ యూత్ మండల ఉపాధ్యక్షులు గుండేటి అరవింద్, గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు కంది మల్లేష్, కాసారపు మహేష్, బొంకూరు రాజు, పిట్టల అరుణ్, తొట్ల నాగులు, కంది అనిల్, గుండేటి రవి పాల్గొన్నారు.



## ఉప్పరపల్లి గేట్ సమీపంలో రైల్ ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**ఓదెల, (ప్రభాత వార్త):**

ఓదెల మండలంలోని ఉప్పరపల్లి రైల్వే గేటు సమీపంలో శనివారం ఒక గుర్తు తెలియని వ్యక్తి కొత్తపల్లి - కొలనూర్ రైల్వే స్టేషన్‌ల మధ్య ఉప్పరపల్లి రైల్వే గేటుకు దగ్గరలో రైల్వే వెంబడి నడుచుకుంటూ వెళ్తుండగా గూడ్స్ రైలు గుద్దడంతో ప్రమాదవశాత్తు చనిపోయాడని గూడ్స్ డ్రైవర్ తెలిపారని రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి. తిరుపతి తెలిపారు. అతను ధరించిన బట్టలు రోజ్ కలర్ ఫుల్ షర్ట్, బ్లూ కలర్ షర్ట్ నిక్కర్, నలుపు తల వెంట్రుకలు, చమన ఛాయ రంగు, కొలముఖం చనిపోయిన వ్యక్తి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేవు. శవాన్ని గోదావరిఖని గవర్నమెంట్ హస్పటల్ మార్చురీ రూమ్‌లో భద్రపరిచారు. చనిపోయిన వ్యక్తి గుర్తింపు ఏమైనా వివరాలు తెలిసినచో జి. తిరుపతి రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రామగుండంకి ఫోన్ నెంబర్లకు 9440700039, 9949304574కు తెలియజేయాలని జి. తిరుపతి తెలిపారు. మరణించిన వ్యక్తి వయసు సుమారు 35



## విద్యాసంస్థల బంద్ విజయవంతం

**మల్యాల, (ప్రభాత వార్త):**

రాజస్థాన్ రాష్ట్రంలో సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో దళిత విద్యార్థి ఇంద్ర కుమార్ మేఘాలను కులం పేరుతో హత్య చేయడం నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం మల్యాల మండలంలో పాఠశాల బంద్ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మల్యాల మండల ఇంచార్జీ ముప్పారపు రామస్వామి, నాయకులు మహేష్, ఓంకార్, రంజిత్, నివాస్, మనోహర్, గంగాధర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల మండలానికి 1672 ఆసరా పెన్షన్లు మంజూరు

**మల్యాల, (ప్రభాత వార్త):**

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన ఆసరా పెన్షన్లలో మల్యాల మండలానికి 1672 మందికి పెన్షన్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు వెలుబడినట్లు మండల అధికారులు తెలిపారు. ఇందులో వయోవృద్ధుల పెన్షన్లు 111 మందికి, వితంతువులకు 210, వికలాంగులకు 65, నేత కార్మికులకు 42, గీత కార్మికులకు 16, బీడి కార్మికులకు 2, ఫైలేరియా బాధితులకు 23 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరైనట్లు మండల అధికారులు తెలిపారు. కాగా ఒంటరి మహిళలు, కళాకారులకు పెన్షన్లను మంజూరు చేయకపోవడం గమనార్హం.

## చందుర్తిలో పాఠశాలల బంద్ విజయవంతం

**చందుర్తి, (ప్రభాతవార్త):**

రాజస్థాన్ రాష్ట్రంలో సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో దళిత విద్యార్థి ఇంద్రకుమార్ మెగావాల్‌ను దారుణంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ చందుర్తి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాలలను మూసివేయించారు. బంద్‌ను ఉద్దేశించి మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కోఆర్డినేటర్ గుండా థామస్ మాదిగ మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రంలోని సరస్వతి శిశుమందిర్ స్కూల్‌లో కుండలోని మంచినీళ్ళ తాగాడని దళిత విద్యార్థి ఇంద్రకుమార్ మెగ్వాల్‌ను కులతత్వంతో హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా దళిత వర్గాలకు నిజమైన స్వాతంత్ర్యం ఇప్పటికీ రాలేదని, చదువుకునే విద్యార్థులకు ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయాలని, విద్యార్థులందరినీ సమానంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు లింగంపల్లి వెంకటి, లింగంపల్లి అర్జున్, అశోక్, శంకర్, మదన్ తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

**చందుర్తి, (ప్రభాతవార్త):**

చందుర్తి మండల కేంద్రంలోని జోడు ఆంజనేయస్వామి దేవాలయ వార్షికోత్సవం శ్రావణమాసం సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్న దాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్థానిక ఎంపిటిసి పులి రేణుక సత్యం ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దాతల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు. హనుమాన్ ఆలయ వార్షికోత్సవంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు గొట్టె ప్రభాకర్, మోతె బాబు, పిట్టల బాబు, లింగాల మల్లయ్య, సిరికొండ శ్రీనివాస్, పోతరాజు ఈశ్వర్, దెబ్బటి వెంకటేశం, కైర సాగర్, పులి నరేష్, చిలుక భూమేష్, రాజూరి రవీందర్, పొంచెట్టి నర్సయ్య, మార్త మల్లేశం, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## చందుర్తిలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధంకు యత్నం

### - అడ్డుకున్న పోలీసులు

**చందుర్తి, (ప్రభాతవార్త):**

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా చందుర్తి మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు మంగళవారం బిజెపి పార్టీ నాయకులు యత్నించారు. దీంతో పోలీసులు అడ్డుకున్నారు. బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్‌ను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ చందుర్తి మండల బిజెపి నాయకులు పొంశెట్టి రాకేష్, సిరికొండ శ్రీనివాస్, లింగంపల్లి బాబు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు తెలంగాణచౌరస్తాలో ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మకు కాల్చేందుకు సిద్ధపడగా చందుర్తి ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ అరెస్టుతో బిజెపి ప్రభంజనాన్ని ఆపలేరన్నారు. త్వరలోనే టిఆర్ఎస్ పార్టీకి నూకలు చెల్లే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లోకోజి సతీష్, అంబాల శ్రీకాంత్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎంసెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సన్మానం

**మల్యాల, (ప్రభాత వార్త):**

ఎంసెట్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించిన మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులను మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు అభిరామ్, మచ్చ రిషిక్‌లను అభినందిస్తూ, వీరికి ఇంజనీరింగ్ విభాగంలో చేరేందుకు తగిన సలహాలను, సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన లెక్చరర్లు పాల్గొన్నారు.

## కొండగట్టులో శ్రావణ భక్తుల సందడి

**మల్యాల, (ప్రభాత వార్త):**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం మంగళవారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. శ్రావణ మంగళవారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు కొండగట్టుకు తరలివచ్చి శ్రీ స్వామివారిని దర్శనానికి బారులు తీరారు. ఆలయంలో బేతల స్వామివారి ఆలయంతో పాటు శ్రీరాముల వారి ఆలయంలో కూడా భక్తుల సందడి నెలకొంది. మల్యాల ఎఎస్ఐ చిలుక శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు ఏర్పాట్లు చేపట్టారు.



## యువజన విభాగం జిల్లా అధ్యక్షుడికి సన్మానం

**మల్యాల, (ప్రభాత వార్త):**

యాదవ హక్కుల పోరాట యువజన విభాగం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామానికి చెందిన కొక్కెర మల్లేష్ యాదవ్‌ని మంగళవారం పలువురు అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ లక్ష్మారెడ్డి, మ్యాడంపల్లి ఎంపిటిసి ముదిగంటి వనిత రాజిరెడ్డి, 4వ వార్డు సభ్యులు వొడ్నాల మారుతి, పోరెడ్డి రంజిత్, కొక్కెర మహేష్, నవీన్, లక్ష్మణ్ లు పాల్గొన్నారు.



## బిజెపి శ్రేణుల ముందస్తు అరెస్టులు

**మల్యాల, (ప్రభాత వార్త):**

మల్యాల పోలీసులు మంగళవారం మండలానికి చెందిన పలువురు బిజెపి నాయకులు ముందస్తుగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్‌ను పోలీసులు అరెస్టు చేయడంతో పార్టీ పిలుపు మేరకు నెలకొన్న ఆందోళన పరిస్థితుల దృష్ట్యా, అంతకు ముందు ఎమ్మెల్సీ కవిత రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బిజెవైఎం ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమం నిర్వహించే సమయంలో పోలీసులు అడ్డుకోవడం ముందస్తుగా పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత బండి సంజయ్ అరెస్టుతో పోలీసులు మరింత జాగ్రత్త పడి మండలంలో ఎలాంటి ఆందోళన కార్యక్రమాలు జరగకుండా పలుచోట్ల పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు.



# గోశాలను మరింత అభివృద్ధికి కృషి చేస్తా..

**- కేంద్ర మంత్రి పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి పురుషోత్తం రూపాలు**





**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

గోశాలను మరింత అభివృద్ధికి కృషి చేస్తానని కేంద్ర మంత్రి పశుసంవర్ధక, మత్స్యశాఖ పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి పురుషోత్తం రూపాలు అన్నారు. మంగళవారం తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామంలోని గల రాధే రాధే గోశాలను కేంద్ర మంత్రి సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గోమాతను పూజించడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీ సోయంబాపురావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసినిరెడ్డి, నిర్మల్ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, గోశాల ఇన్‌చార్జి ప్రమోద్ అగర్వాల్, బీజేవైఎం మండల అధ్యక్షుడు దాతజీ కిరణ్, బీజేవైఎం ఉపాధ్యక్షుడు మ్యానల్వార్ మల్లన్న, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు చింతల రాజు, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి నాయిని నవీన్, పిట్ల శేఖర్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కుంటాల జలపాతాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి..

**నేరడిగొండ, ప్రభాతవార్త**

మండలంలోని కుంటాల జలపాతాన్ని కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలు సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుంటాల జలపాతాన్ని ఇదే మొదటిసారి చూడడమన్నారు. కుంటాల జలపాతాన్ని ఎంతో అడవుల మధ్య అందంగా ఉందన్నారు. కుంటాల జలపాతాన్ని అభివృద్ధి చేయాలన్నారు. ఎంపీ సోయం బాపురావు హైదరాబాద్‌కు వచ్చినప్పుడు కుంటాల జలపాతంపై చర్చిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పాయల శంకర్, బీజేపీ పార్టీ నాయకులు సుహాసిని, మండల అధ్యక్షులు సోషయాహీరా సింగ్, ప్రధాన కార్యదర్శి సంతోష్, కుంటాల జలపాత చైర్మన్ సలిగంటి నర్సయ్య, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

దేశ వ్యాప్తంగా రాజస్థాన్ రాష్ట్రంలోని దళిత విద్యార్థి ఇంద్రకుమార్ హత్యను నిరసిసూతన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు విద్య సం్థల బంద్‌లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, గ్రామ కేంద్రాలలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బంద్‌కు స్వచ్ఛందంగా అందరూ సహకారంతో విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ అరెల్లి మల్లేష్ మాదిగ, అరెపల్లి రాజేశ్వర్, పడిగెల సృజన్, కుంటాల నవీన్, హరీష్, రాజు పాల్గొన్నారు.

**తలమడుగు, ప్రభాతవార్త**

రాజస్థాన్ రాష్ట్రంలో సరస్వతీ శిశు మందిర్‌లో దళిత విద్యార్థి ఇంద్రకుమార్ మెగ్వాల్‌కు కులతత్వంతో హత్య చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బంద్ తలమడుగు మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎమ్మార్పీఎస్ నాయకులు బంద్ చేయించారు. ఈకార్యక్రమంలో నాయకులు గోపి, బపన్న, శేఖర్, ప్రసాద్, రాములు, చింటు, గంగాధర్ పాల్గొన్నారు.






# టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే దేవాలయాలకు ప్రత్యేక గుర్తింపు

**- ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్**

**ఉట్నూర్, ప్రభాతవార్త**

ఇంద్రవెల్లి మండలంలోని మచ్చపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హనుమాన్ దేవాలయం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్ పాల్గొన్నారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలతో కలిసి మాట్లాడారు. ప్రభుత్వ దేవాలయాలకు ప్రత్యేక గుర్తింపుతో అభివృద్ధి పర్చుకుంటున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్నో అద్భుతాలు సృష్టించారన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్ వార్త



## సైనికులుగా పని చేయాలి

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

రానున్న ఎలక్షన్స్‌లో బీఎస్పీ రెండు అసెంబ్లీలో సీట్లు గెలువడం కోసం సైనికులుగా పని చేయాలని బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ దేవోల్ల గంగాధర్, జోనల్ మహిళా కన్వీనర్ మసురే అర్చన అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశం జిల్లా అధ్యక్షులు గడుగు మహేందర్ అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మెస్రం జంగుబాపు, రత్నపురం రమేశ్, బోథ్ అసెంబ్లీ అధ్యక్షులు చిలుముల పంచాక్షరి, ఆదిలాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు దుబ్బాక రాజ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పాఠశాలలో వైద్య శిబిరం

**నేరడిగొండ, ప్రభాతవార్త**

మండలంలోని గుత్పాల గ్రామంలో గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ లావణ్య విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వాళ్లకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హరికుమార్, ఏఎన్ఎంలు నర్స్ పాల్గొన్నారు.

## చెన్నూర్‌లో రోడ్డు ప్రమాదం..

**ఒకరి మృతి**



**చెన్నూర్, ప్రభాతవార్త**

మండలంలోని కిష్టంపేట సమీపంలోని జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లాకు చెందిన బానాల విజయవారి కుటుంబ సభ్యులు దైవ దర్శనం కోసం కాళేశ్వరం వెళ్లారు. దర్శనం చేసుకొని చెన్నూర్ మీదుగా వెళ్తున్న క్రమంలో కిష్టంపేట సమీపంలో జాతీయ రహదారి సుద్దాల ఎక్స్ రోడ్డు వద్ద సుద్దాల గ్రామం నుంచి టీవీఎస్ ఎక్సెల్ (ద్విచక్రవాహనం) అతి వేగంతో వచ్చి ఆటోను ఢీ కొట్టింది. ఆటో అదుపు తప్పి బోల్తా కొట్టింది. దీంతో ఆటోలో ఉన్న బానాల రాజమణి (18) అక్కడిక్కడే మృతి చెందింది. ఆటో డ్రైవర్ నరేష్ అతని భారన్య శిరీష, కొడుకు రిషికి గాయాలయ్యాయి. ఈ వాహనంలో ద్విచక్ర వాహనదారు బాపురావుపేట గ్రామానికి చెందిన దుర్గం కిరణ్ తలకు బలమైన గాయం కావడంతో ఆయనను మంచిర్యాల ఆస్పత్రికి తరలించారు. మృతురాలి తల్లి బానాల విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మహేందర్ తెలిపారు.

# బాసర ట్రిపుల్ ఐటీలో మరో దారుణం..!

## ఈ-I చదువుతున్న సురేష్ అనే స్టూడెంట్ ఉరివేసుకొని సూసైడ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి,
ప్రభాతవార్త


సురేష్ (ఫైల్‌ఫోటో)


క్యాంపస్‌లో ఆందోళన చేస్తున్న విద్యార్థులు

నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్‌ఐటీ క్యాంపస్‌లో మరో దారునం జరిగింది. మంగళవారం నిజామాబాద్ జిల్లా డిచ్పెల్లికి చెందిన సివిల్ ఇంజినీయర్ మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తున్న రాథోడ్ సురేష్ (18) అనే విద్యార్థి హాస్టల్‌లోని గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆతన్మత్య చేసుకున్నాడు. మధ్యాహ్నం సమయంలో తోటి విద్యార్థులు హాస్టల్ గదికి వెళ్లగా సురేష్ విగత జీవిగా ఫ్యాన్‌కు వేలాడుతూ కన్పించాడు. ఆయన స్నేహితులు వెంటనే ట్రిపుల్‌ఐటీ అధికారులకు సమాచారం అందించారు. అయినప్పటికి దాదపాఉ గంటన్నర వరకు ఎవరు కూడా అక్కడి రాలేదు. క్యాంపస్‌లో అంబులెన్స్ కూడా అందుబాటులో లేదు. ఈ సమాచారం అప్పటికే వర్సిటిలో దావలంలా వ్యాపించడంతో విద్యార్థులందరూ హాస్టల్ గదికి తరలివచ్చారు. ఆలస్యంగా సమాచారం తెలుసుకున్న పోలీసులు హాస్టల్‌కు చేరుకొని విగత జీవిగా పడి ఉన్న సురేష్‌ను క్యాంపస్‌లోని హాస్పిటల్‌కు తరలించారు. అయితే పరిస్థితి విషమించిన సంగతి తెలుసుకున్న ఆసుపత్రి సిబ్బంది వెంటనే భైంసా హాస్పటల్, అప్పటికే క్యాంపస్‌లో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఆఫీసర్ల తీరు, నిర్లక్ష్య ధోరణికి పోలీసుల వైఖరికి నిరసనగా విద్యార్థులు నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు. ఒక విద్యార్థి ప్రాణం పోయిన పట్టించుకునే వారు కరువయ్యారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆఫీసర్ల తీరును ఎండగట్టారు. అక్కడికి చేరుకున్న పోలీస్ వాహనాన్ని కూడా విద్యార్థులు ఆగ్రహంతో ధ్వంసం చేశారు. ఆయనకు ఎలాంటి సమస్య లేవని, ఆత్మహత్యకు కారణాలు తెలియవంటూ వారు పేర్కొన్నారు. కాగా ఈ సంఘటనపై పోలీసులు మాత్రం మృతుడు సురేష్ వ్యక్తిగత కారాణాలతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడించారు. మృతుడి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామని, పూర్తి ఆధారాలు సేకరించి ఆత్మహత్యకు స్పష్టమైన కారణాలు వెల్లడిస్తామని వారు తెలిపారు. కాగా సురేష్ ప్రాణాలతో ఉన్నాడంటూ క్యాంపస్‌లోని హాస్పిటల్ సిబ్బంది ఆయనకు సెలైన్ ఎంకించి భైంసాకు తరలించడం పట్ల విద్యార్థులు మండి పడ్డారు. అప్పటికే ప్రాణాలు కోల్పోయిన సురేష్‌కు ప్రాణం ఉన్నట్లుగా చిత్రీకరించి తామదరికి తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారంటూ విద్యార్థులు ఆరోపించారు. ట్రిపుల్‌ఐటి నిర్వాహణ లోపం కారణంగానే సురేష్ ఆత్మహత్యకు పాల్పడాల్సి న పరిస్థితులు ఏర్పడ్డాయంటు విద్యార్థులు ఆరోపించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఆత్మహత్యకు గల కారణాలను మృతుడు సురేష్ సెల్‌ఫోన్ డాటా ద్వారా విచారించి వివరాలు వెల్లడిస్తామని అన్నారు.



# బీజేపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

బెల్లంపల్లి, ప్రభాతవార్త

లిక్కర్ కుంభకోణంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత ప్రమేయం ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలు లభించడంతో బీజేవైఎం, బీజేపి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తు ధర్నా నిర్వహించినందుకు ప్రభుత్వ కక్షపూరితంగా బీజేపి మరియు యువమోర్చా కార్యకర్తల మీద దాడి చేసి వారిని అక్రమంగా అరెస్టు చేసి కేసులు నమోదు చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా బీజేపి రాష్ట్ర అద్యక్షుడు బండి సంజయ్‌కుమార్ ధర్మదీక్షని అడ్డుకొని అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ మంగళవారం రోజున బెల్లంపల్లి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. అనంతరో ఒకటవ పోలీస్‌స్టేషన్ వారు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు ధార కళ్యాణి, మహిలా మోర్చా జిల్లా ఉపాధ్యాక్షురాలు గోమాస కమల, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కల్లేపల్లి నవీన్, మహిళా మోర్చా నాయకులు ఉప్పులేటి స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.



# బీజేపి నాయకుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

**- బీజేపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్**

మంచిర్యాల,ప్రభాతవార్త

సోమవారం టీఆర్ఎస్ నాయకులు బీజేపి కార్యకర్తలపై దాడి చేయడాన్ని ఖండిస్తూ మంగళవారం రోజు జిల్లా వ్యాప్తంగా బీజేపి నిరసన కార్యక్రమాలకు పిలుపును ఇస్తే నిరసనలు చేపట్టకుండా పోలీసులు బీజేపి కార్యకర్త ఇండ్లకు వెళ్లి అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం జరిగింది. ఈ విషయంపై బీజేపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ స్పందిస్తూ శాంతియుతంగా దీక్ష చేస్తున్న బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమం తలపెట్టిన బీజేపి నాయకులను మరియు కార్యకర్తలను రాష్ట్ర ప్రభుత్వం అప్రజాస్వామ్యంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతీ ఒక్కరికి ఉన్నప్పటికి ఈ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి ప్రతిపక్షాల గొంతు నొక్కడం హేయమైన చర్యలగా భావిస్తున్నాం అని అన్నారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా అరెస్టు చేసిన బీజేపి నాయకులను మరియు కార్యకర్తలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో పట్టణ అధ్యక్షుడు వంగపల్లి వెంకటేశ్వర్ రావు, పట్టి వెంకట కృష్ణ జోగుల శ్రీదేవి, ముదాం మల్లేష్, అమిరిషెట్టి రాజు, రాచకొండ సత్యనారాయణ, ఆకుల సంతోష్, రెడ్డి మల్ల అశోక్, రాకేష్ రెన్వా, బోయిని దేవేందర్, రాజేష్‌లు ఉన్నారు.



# నిర్మల్ వార్త






# విద్యుత్ మోటర్ల దొంగల పట్టివేత

ఖానాపూర్‌రూరల్,ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల విద్యుత్ మోటర్ల చోరీ పాల్పడుతున్న వ్యక్తులను అరెసునఉట చేశామని ఖానాపూర్ సీఐ గొర్ల అజయ్ బాబు అన్నారు. మంగళవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దొంగల వివరాలు వెల్లడించారు. సీఐ మాట్లాడుతూ మల్లాపూర్ మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన భుక్య అరుణ్ నాయక్ (39) మరియు ఇక్కుర్తి శ్రీనివాస్ (48)లు దిలవార్‌పూర్ గ్రామంలో కడారి రాజేశ్వర్ మరియు ఒర గంటి శ్రీనివాస్‌లకు చెందిన విద్యుత్ మోటర్లను ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. అలాగే ఓబులాపూర్‌కు చెందిన మరో మోటర్ మరియు లిఫ్ట్ ఇరిగేషన్ సంబంధి ఫ్యాన్ బాల్స్ లను చోరి చేసినట్లు సీఐ తెలిపారు. వీటన్నింటిని పట్టణ కేంద్రంలోని ఇందిరానగర్‌కు చెందిన కడమంచి లచ్చన్న యొక్క పాత ఇనుప సామాను షాపులో బైక్‌పై ఇట్టి మోటర్లను తీసుకొచ్చి అమ్మారు , ఇట్టి సమాచారం అందుకున్న ఎస్ఐ రజనీకాంత్ మరియు సిబ్బంది ఉషన్న, లక్ష్మినర్స య్య శ్రీనివాస్ చాకచక్యంగా పట్టుకొని వారితో పాటు కొన్న వారిపై కూడా కేసు నమోదు చేసిన రిమాండ్‌కి తరలించినట్లు అన్నారు. ఈ సందర్భంగా రాత్రి సమయంలో అనుమానిక వ్యక్తులు మరియు ఆఓటలు కనిపించినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

# విద్యార్థికి సన్మానం

లోకేశ్వరం,ప్రభాతవార్త

ఏడబిడ్ గ్రామానికి చెందిన ఎస్టీ నాయక్ పోడ్ ఆదివాసి చెందిన తండ్రి రాజుల ముత్యం తల్లి రాజుల లక్ష్మిల ముద్దుబిడ్డ రాజుల భోజనం మొదటి తరగతి నుండి పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని తన ప్రతిభతో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులతో (9.7) ఫస్ట్‌క్లాసులో పాసై బాసర ట్రిపుల్ ఐటీలో సీట్ రావడం జరిగింది. తన ప్రతిభను గుర్తించిన నిర్మల్ జిల్లా ఉపాధ్యాక్షుడు సంఘం నరసన్న ఆధ్వర్యంలో కుల పెద్దలతో కలిసి లోకేశ్వరం మండలంలోని పుస్పూర్ గ్రామంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు లింగాల పోతన్న సుంకరి లక్ష్మణ్, నిమన శివన్న, విరేశం, గ్రామ పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.





# మొక్కల సంరక్షణ చర్యలు తీసుకోవాలి

**- డివిజనల్ పంచాయతీ అధికారి శివకృష్ణ**

ముధోల్,ప్రభాతవార్త

మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డివిజనల్ పంచాయతీ అధికారి శివకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ముధోల్‌లోని భైంసా బాసర రహదారికి ఇరువైపుల నాటిన మొక్కలను పరిశీలించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు.

మొక్కల చుట్టూ పెరుగుతున్న కలుపు మొక్కలను సకాలంలో తీసేయాలని ఆదేశించారు. జంతువుల నుండి మొక్కల రక్షణకు ట్రీ గార్డులను ఏర్పాటు చేయాలన్నారు. మొక్కలను పరిశీలించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు.

అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పంచాయతీ కార్యదర్శిల ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాల్లోకి క్రీడా ప్రాంగణాలు, బృహపల్లె ప్రకృతి వనాల పనులను త్వరితగతిన పూర్తి



చేయాలని సూచించారు. అవెన్యూ ప్లాంటేషన్‌కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరనాన్ని పరిరక్షించుకోవాలి

లోకేశ్వరం,ప్రభాతవార్త

సమాజ శ్రేయస్సుకు దోహదపడే మొక్కలను ప్రతి ఒక్కరూ నాటి రక్షించాలని సర్పంచ్ సాలయి నరేష్ అన్నారు. లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామంలో మంగళవారం రోజున గ్రామస్థులతో కలిసి తెలంగాణ క్రీడా ప్రాంగణంలో 500 మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్త జీవన కోటి మనుగడకు ఎంతగానో దోహదపడే మొక్కలను సంరక్షించాలి అన్న ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టి నిర్వహిస్తున్న హరితహారాన్ని విజయవంతం చేయాలని గ్రామస్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భోజన్న, ఫీల్డ్ అసిస్టెంట్ క్యామ అంజయ్య, పారిశుధ్య కార్మికులు, యువకులు గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లిన ట్రాక్టర్

**- ఒకరి మృతి**

లక్ష్మణచందా,ప్రభాతవార్త



అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లి ట్రాక్టర్ ఒకరు మృతి చెందగా ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. అన్ని తానై చెరువులో నుండి మృతదేహాన్ని బయటకు తీసిన సర్పంచ్ ముత్యంరెడ్డి వివరాల్లోకి వెళితే మహారాష్ట్ర నుండి పలువురు లక్ష్మణ చందాకు బతుకుతెరువు కోసం చాలా సంవత్సరాల క్రిందట వచ్చి ఇక్కడే ఉండి చాలా సంవత్సరాల నుండి జీవనం కొనసాఇస్తున్నారు. శ్యామ్‌రావు, చరణ్, సంతోష్ అనే ముగ్గురు వ్యక్తులు మండల కేంద్రంకు చెందిన దాసన అనే వ్యక్తి ట్రాక్టర్‌పై సంవత్సరం నుండి పనులు చేస్తున్నారు. మంగళవారం మండల కేంద్రం నుండి కంజర్ గ్రామంకు ట్రాక్టర్లు ఇసుక తీసుకెళ్లి అక్కడ ఖాళీ చేసి తిరిగి వచ్చే క్రమంలో లక్ష్మణచందా ఊర చెరువు కట్టపై ఎక్కిన తరువాత ట్రాక్టర్ అదుపుతప్పి ప్రమాదవశాత్తు చెరువులోని వెళ్లింది. ఆ సమయంలో డ్రైవర్‌తో పాటు శ్యామ్‌రావు, చరణ్ అనే ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. వీరిద్దరూ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. డ్రైవర్‌కు తలకు దెబ్బ తగలడంతో నీటిలో మునిగి మృతిచెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ గంగాధర్ కేసు నమోదు చేసుకున్నారు.

## ఆధ్యాత్మిక ఆత్మజ్ఞాన సత్సంగం

ఆదిలాబాద్, ప్రభాతవార్త

తలమడుగు మండల కేంద్రంలోని సద్గురు పరమహంస పూలాజీ బాబా ధ్యాన మందిరంలో ఆత్మబంధువు ఆధ్యాత్మిక గురువు సునీత వెంకట్ ఆధ్యాత్మిక ఆత్మ జ్ఞాన సత్సంగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సునీతావెంకట్ హాజరై మాట్లాడారు. శ్వాస మీద ధ్యాస పెట్టి ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలన్నారు. ధ్యానం ద్వారా ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. ఎందరో మంది మనుషులు, రుషులు ధ్యానం ద్వారానే మహాయోగులయ్యారాన్నరు. ధ్యాన గురువు పూలాజీ బాబా సుభాష్‌పత్రీజి సూచించిన సన్మార్గంలో నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ధ్యాన మందిరం ఆలయ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు కాటిపేలి సురేష్‌రెడ్డి, నీలగిరి అశోక్‌లు, కార్యవర్గ సభ్యులు కాటేపల్లి సునీతారెడ్డి, ఇందిరమ్మ, రాధాబాయి, భోజన్మ, లక్ష్మీ, భూమన్న, కేశవ్, గణపతి, రాములు, నారాయణ పాల్గొన్నారు.



## విద్యార్థి మృతికి కారణమైన టీచర్‌ను కఠినంగా శిక్షించాలి

ముధోల్,ప్రభాతవార్త



రాజస్థాన్ రాష్ట్రంలోని జోలార్ జిల్లాలోని గల సురాన గ్రామంలో మూడో తరగతి చదువుతున్న విద్యార్థి మరణానికి కారణమైన టీచర్‌ను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలతో పాటు చించాల, తదితర పాఠశాలను ఎమ్మార్పిఎస్ , ఎంఎస్ఎఫ్ నాయకులు బంద్ చేయించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. రాజస్థాన్‌లో జరిగిన ఘోర సంఘటన దేశంలోని మానవత్వం ఉన్న ప్రతీ మనిషి హృదయాన్ని తీవ్రంగా కలిసి వేసిందని అన్నారు. విదార్థి యొక్క మరణానికి కారణమైన టీచర్‌ను కఠినంగా శిక్షించి ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు రాజ్‌కుమార్, నంద కిశోర్, గడ్డం తుకారాం, కత్తి బాబు , సుధీర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అథ్లెటిక్స్ ఫోటీలలో కాసిపేట గురుకుల విద్యార్థుల ప్రతిభ

బెల్లంపల్లి,ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల దౌడపల్లి జడ్పిహైస్కూల్ క్రీడా మైదానంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీలలో కాసిపేట సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఊటూరి సంతోష్ కుమార్ క్రీడాకారులను అభినందిస్తూ ఈ నెల 25 నుండి 26 తేదీ వరకు మెదక్ ఇందిరా ప్రియదర్శని స్టేడియంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీలలో పాల్గొననున్నారని పథకమే లక్ష్యంగా శ్రమించాలని కోరారు. అథ్లెటిక్స్ పోటీలలో అనపర్తి ఆదర్స్ 18 సంవత్సరాల విభాగంలో 3 కిలోల మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ మరియు బి. సంజయ్ 400 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించారు. 16 సంవత్సరాల విభాగంలో దుర్గం సాయికిరణ్ 800 మీటర్ల పురుగు పందెంలో వెండి పథకం, 20 సంవత్సరాల విభాగంలో రాంటెంకి తిరుపతి, 1500 మీటర్లు మరిఉ 3000 మీటర్ల పరుగు పందెంలో రెండు బంగారు పతకాలు సాధించి రాష్ట్ర స్థాయిల పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ స్రవంతి, వ్యాయామ ఉపాధ్యాయులు సల్పాల సంతోష్ యాదవ్, సుద్దాల ప్రవీణ్, పాఠశాల , కళాశాల అధ్యాపకుల బృందం పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్య

కౌటాల,ప్రభాతవార్త

కౌటాల మండలంలోని వైగాం గ్రామానికి చెందిన హుర్కుడె హరిదాస్ (39) సోమవారం మధ్యాహ్నం 12 నుండి 2 గంటల ప్రాంతంలో మద్యం మత్తులో పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య సంగీత తెలిపిన వివరాల ప్రకారం.. పోలాల అమావాస్య పండుగ సందర్భంగా సామానులు తీసుకొస్తానని హరిదాస్ వెళ్లడానికి సిద్ధం కాగా భర్త వెళ్తే డబ్బులు తాగుడుకు ఖర్చు చేస్తాడని సంగీత మందలించడంతో ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లిన హరిదాస్ తాగిన మైకంలో పురుగుల మందు తాగి ఇంటికి రావడంతో గమనించిన భార్య ఆసుపత్రికి తీసుకెళ్లగా మంగళవారం సాయంత్రం హరిదాస్ మృతిచెందాడని తెలిపారు. భార్య సంగీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మనోహర్ తెలిపారు.

## చీలపల్లిలో కార్డెన్ సెర్చ్

సిర్పూర్(టి),ప్రభాతవార్త



మండలంలోని చీలపల్లి గ్రామంలో కుమ్రం భీం జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్ ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్ సూచనల మేరకు మంగళవారం సిర్పూర్ (టి)పోలీసుల ఆధ్వర్యంలో చీలపల్లి గ్రామంలో కార్డెన్‌సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్డెన్‌సెర్చ్‌లో ముగ్గురు ఎస్ఐలతో పాటు 40 మంది సిబ్బంది పాల్గొని వాహనాలకు సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా సీఐ బుద్దె స్వామి మాట్లాడుతూ గ్రామంలోకి కొత్త వ్యక్తులకు ఎవరు కూడా ఆశ్రయం కల్పించరాదని, ఎవరైనా కొత్త వ్యక్తులు కనబడితే సమాచారం ఇవ్వాలని తెలిపారు. గ్రామంలో నిషేధిత గుడుంబా,ఇతర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రవికుమార్, విజయ్, జగదీష్, చీలపెల్లి సర్పంచ్ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## భట్టుపల్లి పాఠశాలలో స్వతంత్ర వజ్రోత్సవ ఉత్సవాలు

కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త



కాగజ్‌నగర్ మండలంలోని జడ్పిఎస్ఎస్ భట్టుపల్లి పాఠశాలలో ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా చివరి రోజు భట్టుపల్లి గ్రామ యువత ఆధ్వర్యంలో 75 సంవత్సరాల స్వతంత్ర ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో జీపిఏ 9 కన్న పైన సాధించిన విద్యార్థులను శాలువాలతో సన్మానించారు. మొదటి స్థానం పొందిన విద్యార్థులు కార్ల అంకిత, ఆదే అశ్విత్‌లకు ప్రధానోపాధ్యాయులు టి.నాగేశ్వర్‌రావు, ముఖ్య అతిథుల ఆధ్వర్యంలో వర్క్‌షాప్ శాంతయ్య జ్ఞాపకార్థం ఒక్కొక్కరికి రూ. 1000 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రమోద్‌కుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్, కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు, ఎస్ఐ సోనియా, సర్పంచ్ ఉమ, ఉప సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు పోచన్న, తిరుపతి, సత్యనారాయణ, ఉపాధ్యాయులు, గ్రామ యువకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి బిడ్డకు సంరక్షణ కేసిఆర్ కిట్

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేసిఆర్ కిట్ తల్లిబిడ్డల సంరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని పట్టణ 7వ వార్డు కౌన్సిలర్ ఎల్లేష్ అన్నారు. సంజీవయ్య కాలనీకి చెందిన మహిళ మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరి కావడంతో ఆమెకు కేసిఆర్ కిట్‌ను అందించి అమ్మఒడి వాహనంలో మంగళవారం కాగజ్‌నగర్‌లోని సంజీవయ్య కాలనీలోని ఆమె ఇంటికి సురక్షితంగా చేర్చారు. ఈ సందర్భంగా ఆ వార్డు కౌన్సిలర్ ఎల్లేష్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వాలు ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టలేదని, ఒక్క టీఆర్ఎస్ ప్రభుత్వ మాత్రమే ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు. కౌన్సిలర్ వెంట హబీబ్, జాకీర్ జాని ఉన్నారు.



# రికార్డులు ఎప్పటికప్పుడు పూర్తిచేయాలి

** మొక్కలను నాటేందుకు సిద్ధంగా ఉండాలి * జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**





కౌటాల,ప్రభాతవార్త

ఉపాధిహామీ వనుల రికార్డులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధిహామీ వనుల రికార్డులను ఆమె పరిశీలించారు. రికార్డులను పూర్తిచేసి కూలీలకు సకాలంలో డబ్బులు అందేలా చూడాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని నర్సరీలను పరిశీలించి ఆమె నర్సరీలో మొక్కల కన్న గడ్డి ఎక్కువగా పెరగడంతో ఏం చేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. చెట్లను పెంచడం చేతకాకపోతే కనీసం గడ్డినైనా తీయాలని అన్నారు. ప్రతీ ఇంటిలో పెరటిలో,పంట పొలాల గట్ల వెంట తప్పకుండా మొక్కలు నాటాలన్నారు. ఎంపీడీఓ నస్రుల్లాఖాన్‌తో మాట్లాడి మండలంలోని సమస్యల గురించి అడిగి తెలుసుకుని ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పూర్తిచేయాలని అన్నారు. అధికారులు అందరూ బాధ్యతా యుతంగా పనిచేయాలని ఆమె సూచించారు. ఆమె వెంట ఏపీఓ పూర్ణిమి, ఈసి సంతోష్, కార్యదర్శి అలాకసు,ఉపాధిహామీ సిబ్బంది ఉన్నారు.

**కాటెపల్లిలో అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక పర్యటన..**

కుమ్రం భీం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

బెజ్జూర్ మండలంలోని కాటెపల్లి గ్రామంలో మంగళవారం అడిషనల్ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామం మొత్తం పరిశీలించి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. అధికారుల పనితీరుపై అసహనాన్ని వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి రికార్డుల నిర్వహణ సరిగా లేనందున అతనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రికార్డులను తీసుకుని బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావాలని కార్యదర్శిని ఆదేశించారు. గ్రామంలోని అభివృద్ధి వనులైన బృహత్ పల్లె ప్రకృతివనం, డంపింగ్‌యార్డులు, ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలోని పిల్లలను పాఠశాల మరమ్మతులు అయ్యేంత వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలోకి మార్చాలని సూచించారు. స్మశానవాటికను పరిశీలించి నిర్వహణ సరిగా లేనందున స్మశానవాటికలో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు ఉండడంతో అధికారుల పనితీరుపై మండి పడ్డారు. గ్రామంలో చెత్త ఎక్కడపడితే అక్కడ ఉండగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎప్పటికప్పుడు డంపింగ్‌యార్డుకు తరలించాలని ఆదేశించారు. పరిశీలించిన వారిలో అడిషనల్ కలెక్టర్ వెంట ఏఈ మక్బుల్, ఏపీఓ బుచ్చన్న, ఈసి గోవర్దన్, ఏపీఎం తిరుపతి ఉన్నారు.



## ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం పాత పాలక మండలి సమయం ముగియడంతో మంగళవారం కొత్త పాలక మండల వర్గాన్ని కన్యకాపరమేశ్వరి కళ్యాణమండపంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుమ్రం భీం జిల్లా వైశ్య సంఘం అధ్యక్షుడు గుల్బం చక్రపాణి పాల్గొన్నారు. ఆయన సమక్షంలో వైశ్య సంఘం అధ్యక్షుడిగా గరెపెల్లి గోపాల్ , ప్రధాన కార్యదర్శిగా తూడూరు కృష్ణ, ట్రెజరర్‌గా కొలిపాక వెంకన్నలను ఎన్నుకోవడం జరిగింది. ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడిగా కంభంపాటి సతీష్, ట్రెజరర్‌గా రాచకొండ కిరణ్, సెక్రటరిగా ప్రశాంత్‌లను ఎన్నుకున్నారు. మహిళా సంఘం అధ్యక్షురాలిగా బండ భవాని, ప్రధాన కార్యదర్శిగా కాసం శోభారాణి, సెక్రటరిగా తూడూరు కవితను ఎన్నుకున్నారు. ఎన్నుకోబడిన నూతన కార్యవర్గ సభ్యులను జిల్లా అధ్యక్షుడు గుల్బం చక్రపాణి వీరిని ప్రమాణ స్వీకారం చేయించారు. పాత పాలకవర్గ సభ్యులను సన్మానించారు. ఈ క్యాక్రమంలో గణపురం మురళీధర్, తోట వినోద్‌కుమార్,చిలువేరు సత్యనారాయణ, పుల్లూరు మదూకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్‌కుమార్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**లక్షరూపాయల విరాళం అందజేత...**

ఆర్యవైశ్య సంఘం నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులకు శ్రీసాయి మెడికల్ ఏజెన్సీ యజమాని కొడిపాక సురేష్‌కుమార్ వారికి తమ వంతుగా విరాళంగా రూ. 1లక్ష చెక్కును అందజేశారు.






## కుమ్రం భీం మనువడికి ముఖ్యమంత్రి సన్మానం

జైనూర్,ప్రభాతవార్త

ఆదివాసుల పోరాట యోధుడు కుమ్రంభీం మనువడు కుమ్రం సోనేరావుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సన్మానం చేశారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కుమ్రం సోనేరావుకు శాలువాతో సన్మానం చేశారు. ఆదివాసుల హక్కుల సాధనకు పోరాడి వీరమణం పొందిన భీం మనువడుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సన్మానం చేయడం పట్ల ఆదివాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం

కాగజ్‌నగర్,ప్రభాతవార్త



కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో మంగళవారం ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 27 మందికి కంటి పరీక్షలు చేయగా ఇందులో 10 మందికి కంటి ఆపరేషన్‌లు అవసరమని వారికి విడతల వారిగా ఆపరేషన్‌లు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా ప్రతీ మంగళవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తామని కంటి శుక్లాలు, కంటిమావు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ అధ్యక్షుడు పాల్వాయి హరీష్‌బాబు కోరారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## మైనార్టీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ హైదరాబాద్ సూచనల మేరకు రాష్ట్ర మైనార్టీ స్టడి సర్కిల్ ద్వారా యూపిఎస్‌సి సిశాట్-2023 పరీక్ష కోసం 2022-23 విద్యా సంవత్సరంలో వంద మంది మైనార్టీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ ఇస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి షేక్ మహమూద్ తెలిపారు. శిక్షనకు రిజర్వేషన్‌ల నియామకం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం, రిజర్వేర్డ్ కేటగిరిలో దివ్యాంగులకు 3శాతం సీట్లు కేటాస్తామని మంగళవారం నుండి సెప్టెంబర్ 1వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేయవచ్చని తెలిపారు. వీరికి స్క్రీనింగ్ పరీక్ష సెప్టెంబర్ 11వ తేది ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకులంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సందేహాలకు 04023236112 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

కుమ్రం భీం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం బీసి సంక్షేమ శాఖ బీసి స్టడి సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్ 3,4 గురుకులం టీచర్‌లకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా వెనుకబడిన అభివృద్ధి అధికారి సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత బీసి స్టడి సర్కిల్స్ వెబ్‌సైట్‌లో అభ్యర్థులు ఈనెల 25వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 08732221280 నెంబర్‌ను సంప్రదించలాని సూచించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కానిస్టేబుల్ నమూనా పరీక్ష

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశల ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు హాజరవుతున్న అభ్యర్థులకు నమూనా పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశల ప్రిన్సిపల్ డి.లక్ష్మీనర్సింహం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇతర వివరాల కోసం 7013607011 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ఉచిత కంటి శిబిరానికి స్పందన

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టిస్పెషాలిటి ఆసుపత్రిలో కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటి వ్యవస్థాపకులు, బీజేపి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన వచ్చినట్లు లయన్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ శిబిరంలో 42 మందికి ఉచిత కంటి పరీక్షలు చేయగా ఇందులో 18 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని, వీరికి బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్‌లు చేయిస్తామని ఆయన తెలిపారు. ఈ ఉచిత కంటి శిబిరం ప్రతీ మంగళవారం నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అప్తమాలజిస్ట్ వసీ,గోపి పాల్గొన్నారు.



# మునుగోడులో గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు

**- ఢిల్లీలో ప్రియాంకగాంధీతో శ్రీధర్‌బాబు చర్చలు**



**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణలో త్వరలో జరుగనున్న మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరిగి తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవాటానికి గాను టిపిసిసి అద్యక్షుడు సీనియర్ నాయకులతో కలసి డిల్లీలో కాంగ్రెస నాయకురాలు ప్రియాంకాగాంధీతో ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు చర్చలు జరిపారు. సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ప్రియాంకాగాంధీ నివాసంలో ప్రత్యేకంగా తెలంగాణ కాంగ్రెస్ సీనియర ్లతో ఏర్పాటు చేసిన సమావేవంలో పలు అంశాలపైన నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిసింది. మునుగోడు ఉప ఎన్నికల్లో తిరిగి కాం గ్రెస్ అభ్యర్థి విజయం సాధించేలా ప్రణాళికను తయారుచేసుకోవాలని అదేవిదంగా కాంగ్రెస్ నాయకులందరు ఒకే తాటిపైన ఉండి మనస్పర్థలు లేకుండా కలిసికట్టుగా ప్రచారబరిలో ఉండాలని ప్రియాంకాగాంధీ సూచించినట్లు తెలిపారు. ఏఐసిసి కార్యదర్శిగా ఉన్న శ్రీధర్‌బాబు సీనియర్ నాయకుల మద్య ఏలాంటి విభేదాలు లేకుండా అందరిని కలుపుకుని పోయే విధంగా చూడాలని అధినాయకత్వం సూచించినట్లు తెలిసింది. ఈ సమావేశంలో టిపిసిసి అద్యక్షుడు రేవంత్‌రెడ్డి , సిఎల్‌పి నాయకుడు భట్టి విక్రమార్క, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కేసి వేణుగోపాల్, జీఎస్ ఆర్గ్,దామోదర రాజ

# 29న పెద్దపల్లిలో సిఎం కెసిఆర్ భారీ బహిరంగ సభ

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందించేందుకు సిఎం కెసిఆర్ నూతన జిల్లాలు ఏర్పాటు చేశారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ అభివృద్ధి పనుల ఫలితాలు ప్రజల వద్దకు అందుతున్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులు పూర్తవుతున్నాయని, వాటిని సిఎం కెఇసార్ స్వయంగా ప్రారంభిస్తున్నారని మంత్రి తెలిపారు. పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ నిర్మాణ భవనాన్ని ఆగస్టు 29న, జగిత్యాలలో కలెక్టరేట్ భవనాన్ని సెప్టెంబర్ 10న స్వయంగా సిఎం కెసిఆర్ ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. సిఎం కెసిఆర్ పర్యటన నేపథ్యంలో నూతన సమీకృత కలెక్టరేరట్ ఎదురుగా పెద్ద కల్వల శివారులోని అనువైన స్థలంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, గత 8 సంవత్సరాలుగా ప్రజలకు అందిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి సిఎం కెసిఆర్ ప్రసంగిస్తారని మంత్రి తెలిపారు.

**సిఎం కెసిఆర్ పర్యటన నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి:** సిఎం కెసిఆర్ పర్యటన నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు.



నూతన కలెక్టరేట్ భవనంలో సిఎం పర్యటన నేపథ్యంలో అధికారులతో కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. సిఎం కెసిఆర్ పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, సుద్దాల సుధాకర్ వాస్తు పండితులు, ఈఎన్‌సి గణపతి రెడ్డి, డిసిపి రూపేష్, డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్, ఇతర శాఖల అధికారులున్నారు.

# మూడు రోజుల్లోగా కాలనీలో పూర్తిస్థాయిలో నీటిసరఫరా అందిస్తాం





**- అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** వచ్చే మూడు రోజుల్లోగా కేసీఆర్ నగర్ కాలనీకి పూర్తిస్థాయిలో మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా అందిస్తామని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.స్యతప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన మిషన్ భగీరథ విభాగం అధికారులతో కలిసి తంగళపల్లి మండలంలోని కేసీఆర్ నగర్ రెండు పడక గదుల కాలనీని సందర్శించి, మంచినీటి సరఫరా, తదితర అంశాలపై స్థానికులను అడిగి ఆరా తీశారు. నీటిసరఫరాకు ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కాలనీకి పూర్తిస్థాయిలో నీటిసరఫరా చేసేందుకు గాను ఇప్పటికే ట్రయల్ రన్న కూడా పూర్తయిందని, మూడు రోజుల్లోగా పూర్తిస్థాయిలో నీటి సరఫరా అందిస్తామని, నిర్వాసితులు ఆందోళన చెందవద్దని తెలిపారు. 3 ట్యాంకుల ద్వారా నీటిసరఫరా జరుగుతుందన్నారు. మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా అధికారులు సమన్వయం చేసుకుని లీకేజీలు ఉంటే పునరుద్దరించాలని ఆదేశించారు. ఈ సందర్భనలో అదనపు కలెక్టర్ వెంట మిషన్ భగీరథ ఇంట్రా డిఈ ప్రేమ్‌చంద్, గ్రిడ్ డిఈ నవీన్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొననున్న జట్ల ఎంపిక

**జగిత్యాల బ్యూరో, ప్రబాతవార్త:** హైదరాబాద్‌లో ఈ నెల 24,25 తేదిలలో జరగనున్న రాష్ట్రస్థాయి సీనియర్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట ్‌లో పాల్గొనన్నున్న జట్లను ఎంపిక చేశామని అద్యక్షులు పుప్పాల గంగాధర్,ప్రధాన కార్యదర్శి డా.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.ఈ జట్టుల ఎంపిక పోటీలను డా.రవి కుమార్,నిరంజన్ కుమార్,అజయ్ బాబు,వేణు నిర్వహించారు.ఇందులో ఎంపికైన క్రీడాకారులు సాయితేజ, శ్రీరామ్, అరుణ్, చరణ్ కాంత్,సాయి ప్రశాంత్, రాహుల్, విశ్వనాథ్, వెంకటేష్, ధీరజ్, కార్తీక్, రష్మిత్, చరణ్‌లు ఎంపిక అయినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు, రాజ్‌కుమార్, లక్ష్మినారాయణ, విజ్ఞాన్, సామంత్, శశి, నరేష్ పాల్గొన్నారు. క్రీడాకారులను విశ్వ ప్రసాద్,కృష్ణప్రసాద్,విద్యాసాగర్ అభినందించారు.



# ప్రజాస్వామ్యంలో దాడులకు స్థానం లేదు

**- బిజెపికి మహిళలపై, ప్రజాస్వామ్యంపై గౌరవం లేదు**

**- ఎమ్మెల్సీ కవితకు మంత్రి గంగుల సంఘీభావం**



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** బిజెపి నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్సీ కవిత ఇంటిపై దాడి చేసిన ఘటనను మంత్రి గంగుల కమలాకర్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఎమ్మెల్సీ కవిత ఇంటికి వెళ్లి ఆమెను పరామర్శించి సంఘీభావం తెలియజేశారు. ప్రధాని, బిజెపి వైఫల్యాలను బలంగా ఎండగడుతున్నందుకే మహిళ అని చూడకుండా కక్ష కట్టారని పేర్కొన్నారు. ప్రణాళికాబద్ధంగా దాడులు చేస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యంగా ఇలాంటి ఘటనలకు ఆస్కారం లేదని, బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజాస్వామ్యంపై, మహిళలపై గౌరవం లేకుండా ప్రవర్తిస్తున్నారన్నారు. సుస్థిర సంక్షేమ పాలన అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వంపై, నాయకత్వంపై అసత్య ఆరోపణలు, అభూత కల్పనలు చేస్తున్నారని, మత రాజకీయాలు చేస్తూ ప్రజల్లో తీవ్ర విద్వేశాలు కలిగేలా చేస్తున్న కుట్రలను తెలంగాణ సమాజం ముక్త కంఠంతో ఖండిస్తుందన్నారు. తెలంగాణ సమాజం యావత్తు ఎమ్మెల్సీ కవితకు సంఘాభావంగా ఉంటుందన్నారు.

# మంకీఫుడ్‌కోర్టును సందర్శించిన ఐకియా, డబ్ల్యూడబ్ల్యూఎఫ్ - ఇండియా ప్రతినిధులు



**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలంలో గత మూడు సంవత్సరాలుగా మర్రివానిపల్లి, సిరిసేడు రెవెన్యూ పరిధిలో కృషి విజ్ఞాన కేంద్రం, కేశవపూర్ ఎఫ్‌పిసిఎల్ వారు డబ్ల్యూడబ్ల్యూఎఫ్-ఇండియా సహకారంతో భారత సుస్థర పత్తి యాజమాన్య పథకం ఎస్ఎల్ఎమ్ ప్రాజెక్టును నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా పత్తి పంట సమస్యలపై మరియు నేల ఆరోగ్యం జీవవైవిద్యాన్ని కాపాడుకునే విధంగా నేల కోతకు గురికాకుండా ఉండేందుకు రైతులకు శిక్షనఇవ్వడం జరుగుతుందని దానిలో భాగంగాగానే ఎర్రగట్టు గుట్ట ప్రాంతంలో గ్రామ పంచాయితి సహకారంతో మొక్కలు నాటించడం జరిగిందని, దానిని మంగళవారం నాడు ఐకియా ప్రతినిధి అయిన కె. శ్రీనివసన్ మరియు డబ్ల్యూడబ్ల్యూఎఫ్-ఇండియా ప్రతినిధులు మురళీధర్, వంశీ, హర్ష ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, ఎస్ఎల్ఎమ్ ప్రాజెక్ట్ మేనేజర్ సతీష్, బీసిఐ ప్రాజెక్ట్ మేనేజర్ మహేందర్‌లు సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా రైతులతో మాట్లాడుతూ మొక్కలు నాటించే ప్రక్రియ యొక్క ముఖ్య ఉద్దేవాలను రైతులకు వివరించారు. అలాగే నేలకోతకు గురి కావడం, కోతులబెడద నుండి పంటను రక్షించే అంశాల గురించి రైతులతో చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసేడు గ్రామ పంచాయితీ సెక్రటరీ అంకూస్, మర్రివానిపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, బీసీఐ అసిస్టెంట్‌లు మోహన్, అనిల్, శ్రీనివాస్, రాకేష్‌లు, భోగంపాడు గ్రామ ఆదర్శరైతు తిరుపతిరెడ్డి,ఇతర రైతులు పాల్గొన్నారు.

# ఎస్పీ రాహుల్ హెగ్డేకు ఘన సన్మానం

**సిరిసిల్ల క్రైమ్, ప్రభాతవార్త :** సిరిసిల్ల ఎస్పీ రాహుల్ హెగ్డేను ఓమాన్ తెలంగాణ ఫ్రెండ్స్ అధ్యక్షులు నరేంద్ర పన్నీరు సిరిసిల్లలో ఎస్పీ కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి మెమోంటో అందజేశారు. ఈ సందర్భంగా నరేంద్ర పన్నీరు మాట్లాడుతూ రాహుల్ హెగ్డే సమర్థవంతమైన పోలీసు అధికారిగానే కాకుండా మానవీయ విలువలు కలిగిన గొప్ప మాననీయులని సామాజిక బాధ్యతతో ఎంతో మందికి సహాయం అందిస్తున్నారని కొనియాడారు. ఓమన్ తెలంగాణ ఫ్రెండ్స్ కూడా సేవా కార్యక్రమాలు చేయడమే కాకుండా సేవ చేసే వారిని అభినందించి ప్రోత్సహించడంలో కూడా ముందు ఉంటుందని తెలిపారు. ఇక ముందు కూడా ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని భగవంతుడు వారికి సేవ చేసే సామర్థ్యం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓమాన్ తెలంగాణ ఫ్రెండ్స్ ఉపాధ్యక్షులు మంచికట్ల కుమార్, కార్యదర్శి వంకాయల కార్తీక్, సహ కార్యదర్శి సంతోష్, బసవరాజుల, కార్యవర్గ సభ్యులు విలాసాగరం శ్రీనివాస్ పాల్గొన్నారు.

